ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1243

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 4 :: సంచిక 347 | విజయవాడ, జూన్ 20, 1964 శనివారం | 6 పేజీలు :: 8 నయాపైసలు

చందారేట్లు

	వసూలు ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2.

ప్లాస్టిక్ బ్లాకులు
అందరకీ, లైన్ బ్లాకులు
సులభంలో చేయబడును.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

"సహకార రంగంపై కొందరు వ్యక్తుల ఆధిపత్యం శోచనీయం"

సమాజంలోని దుర్బలవర్గాలకు ఉద్యమం ప్రయోజనాలు సిద్ధించకుండా కొంతమంది నిరోధిస్తున్నట్టు

కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే విమర్శ

హైదరాబాద్‌లో రాష్ట్రాల సహకారశాఖా మంత్రుల రెండు రోజుల సమావేశం ప్రారంభం

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 19—

దేశంలోని మొత్తం సహకారోద్యమం కొలదిమంది వ్యక్తుల అధీనంలో వున్నదని, వారివల్ల సమాజంలోని దుర్బల వర్గాల వారు ఉద్యమ ప్రయోజనాలను పొందలేకపోతున్నారని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖామంత్రి శ్రీ ఎస్ కె. డే నేడిక్కడ ఆరోపించారు.

రాష్ట్రాల సహకార శాఖామంత్రుల రెండు రోజుల సమావేశానికి శ్రీ డే అధ్యక్షత వహిస్తూ కొంత మంది వ్యక్తుల చుట్టువల్లనే కొత్త నాయకత్వం పైకి రాలేకపోతున్నదన్నారు.

సహకార పద్ధతిలో విశ్వాసంలేని సహకార సంఘాలు బలీయమైనవి కావడంవల్ల వాటికి రాజకీయ మద్దతు వుండడం వల్ల ఆ సంఘాల వారు సహకార వ్యవస్థలో విశ్వాసం వున్న వారిని ఉద్యమం నుంచి గెంటివేస్తున్నారని, ఆఖరికి వర్గీయత్వం పునికికి కూడా వ్యవహార రీతిగా వ్యవహరిస్తున్నారని ఆయనచెప్పారు.

రాజకీయమైన మద్దతు వున్న కొద్దిమంది వ్యక్తుల చేతులలో ఉద్యమం వుండడంవల్ల కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకి పెద్ద ఎత్తునఆర్థిక సహాయం చేసినప్పటికి ఉద్యమం ప్రయోజనాలను దుర్బల వర్గాలవారు పొందలేకపోతున్నారని ఆయన తెలియజేశారు.

సహకారోద్యమంలో స్వార్థపరుల సంఖ్య పెరగకుండా నిరోధించడానికి తీవ్ర కృషి చేయాలని ఆయన సహకార పద్ధతిలో విశ్వాసం కల వారందరికి విజ్ఞప్తి చేశారు.

ఆహార పదార్థాల మార్కెటింగ్‌లో సహకార రంగం నిర్వహిస్తున్న పాత్రపట్ల కూడా శ్రీ డే తన అసంతృప్తిని వెలిబుచ్చారు.

సహకార రంగంలో నూరు కోట్ల రూపాయల మేరకు ఋణ సౌకర్యాలను కల్పించాలని రిజిస్ట్రార్లు గత సమావేశంలో నిర్ణయించిన లక్ష్యాన్ని ఈఏడాది సాధించగలమా, లేదా? అని తనకు సందేహంగా వున్నదని, ఋణ సౌకర్యకల్పన వస్తు కాన్ని, మార్కెటింగ్, ఆహార పదార్థాల ఉత్పత్తి, వినియోగదారుల సహకార సంఘాల వ్యవస్థ మొదలైన వాటితో అనుబంధించని పక్షంలో దరల సమస్యను సమర్థవంతంగాపరిష్కరించలేమని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

రైతులకు ఇతోధికంగా ఋణ సౌకర్యాలను కల్పించాలని ఆంధ్ర ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 19—

దేశంలోని మొత్తం సహకారోద్యమం కొలదిమంది వ్యక్తుల అధీనంలో వున్నదని, వారివల్ల సమాజంలోని దుర్బల వర్గాల వారు ఉద్యమ ప్రయోజనాలను పొందలేకపోతున్నారని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖామంత్రి శ్రీ ఎస్ కె. డే నేడిక్కడ ఆరోపించారు.

రాష్ట్రాల సహకార శాఖామంత్రుల రెండు రోజుల సమావేశానికి శ్రీ డే అధ్యక్షత వహిస్తూ కొంత మంది వ్యక్తుల చుట్టువల్లనే కొత్త నాయకత్వం పైకి రాలేకపోతున్నదన్నారు.

సహకార పద్ధతిలో విశ్వాసంలేని సహకార సంఘాలు బలీయమైనవి కావడంవల్ల వాటికి రాజకీయ మద్దతు వుండడం వల్ల ఆ సంఘాల వారు సహకార వ్యవస్థలో విశ్వాసం వున్న వారిని ఉద్యమం నుంచి గెంటివేస్తున్నారని, ఆఖరికి వర్గీయత్వం పునికికి కూడా వ్యవహార రీతిగా వ్యవహరిస్తున్నారని ఆయనచెప్పారు.

రాజకీయమైన మద్దతు వున్న కొద్దిమంది వ్యక్తుల చేతులలో ఉద్యమం వుండడంవల్ల కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకి పెద్ద ఎత్తునఆర్థిక సహాయం చేసినప్పటికి ఉద్యమం ప్రయోజనాలను దుర్బల వర్గాలవారు పొందలేకపోతున్నారని ఆయన తెలియజేశారు.

సహకారోద్యమంలో స్వార్థపరుల సంఖ్య పెరగకుండా నిరోధించడానికి తీవ్ర కృషి చేయాలని ఆయన సహకార పద్ధతిలో విశ్వాసం కల వారందరికి విజ్ఞప్తి చేశారు.

ఆహార పదార్థాల మార్కెటింగ్‌లో సహకార రంగం నిర్వహిస్తున్న పాత్రపట్ల కూడా శ్రీ డే తన అసంతృప్తిని వెలిబుచ్చారు.

సహకార రంగంలో నూరు కోట్ల రూపాయల మేరకు ఋణ సౌకర్యాలను కల్పించాలని రిజిస్ట్రార్లు గత సమావేశంలో నిర్ణయించిన లక్ష్యాన్ని ఈఏడాది సాధించగలమా, లేదా? అని తనకు సందేహంగా వున్నదని, ఋణ సౌకర్యకల్పన వస్తు కాన్ని, మార్కెటింగ్, ఆహార పదార్థాల ఉత్పత్తి, వినియోగదారుల సహకార సంఘాల వ్యవస్థ మొదలైన వాటితో అనుబంధించని పక్షంలో దరల సమస్యను సమర్థవంతంగాపరిష్కరించలేమని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

రాష్ట్రాల సహకార శాఖామంత్రులు

1964 జూన్ 20 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : రా॥ 8.49
స్వాతి : రా॥ 12.56
వర్జ్యం : లేదు

1964 జూన్ 21 ఆదివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : రా॥ 11.06
విశాఖ : రా॥ 8.50
వర్జ్యం : ఉ॥ 6.17 నుంచి 8.57 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

"అప్రమత్తత అవసరం"

పది రోజుల క్రిందట విజయవాడలో ప్రారంభమైన అగ్నిభయం ఇకనైనా తొలగినట్టేనా? ఇకనైనా పౌరులు గుండెలపై చేతులు వేసుకొని నిద్రపోవచ్చునా?

కడచిన మూడు నాలుగు రోజులుగా పెద్దగా దుస్సంఘటన లేమీ జరగని మాట నిజమే. మధ్యలో రెండు రోజులపాటు తెరపి ఇచ్చిన మాటకూడా నిజమే. అయినా, నిన్న తిరిగి విజయవాడలో ఒక ప్రాంతంలో దహన ప్రయత్నం జరగడం, అదే ప్రాంతంలో నేడు కూడా ఒక ఇంటికి విప్పంటుకొనడం ఆందోళన కలిగిస్తున్నది. పరిసర ప్రాంతాలలోకూడా చెదురుమదురు సంఘటనలు జరుగుతూనే వున్నట్టు వార్త లందుతున్నాయి.

ఈ వారం, పదిరోజుల క్రిందటివలె పెద్దగా గాలి లేక పోవడంవల్ల నేమి, ప్రజలు అప్రమత్తులై వెయ్యి కనిపెడుతూ వుండడం వల్లనేమి ఎక్కడైనా దహన చర్యలు ప్రారంభమైనా వెంటనే పరిస్థితిని అదుపులోకి తెచ్చుకోగలగడం సాధ్యమవుతున్నది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు పోలీసు బలాన్ని హెచ్చించి కట్టుదిట్టం చెయ్యడం కూడా కొంతవరకు తృప్తి కలిగిస్తున్నది.

అయితే, ఇంతవరకు జరిగిన, జరుగుతున్న సంఘటనలన్నీ రాత్రిళ్ళు కాక, పట్టపగలే జరగడం అన్నిటికంటె ఆశ్చర్యకరంగా వుంది. రాత్రిళ్ళు ప్రజలే స్వచ్ఛందదళాలుగా ఏర్పడి రోడ్లపై, వీధులలో, సందు గొందులలో పహరా తిరుగుతుండడంవల్ల దుండగీడులకు అవకాశం చిక్కడం లేదు. పగటిపూట ఎవరి పనులలో వారు నిమగ్నులై వుండడంచేత దహన చర్యలకు అవకాశం కలుగుతున్నట్టు తోస్తుంది. అందుచేత పగటిపూట కూడా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం, సంతుల వారీగా గస్తీ తిరగడం అవసరంగా కనిపిస్తున్నది. పగటిపూట ప్రధాన దళాల పహరా చర్యలు తగ్గినమేరకు పోలీసుల గస్తీని తీవ్రం చేయడం కూడా అవసరంగా కనిపిస్తున్నది. మరికొన్ని రోజుల వరకు ఈ జాగ్రత్తలను ఎంత మాత్రం సడలనివ్వరాదని కోరుతున్నాము.

దహనకాండ ప్రారంభమై పది రోజులవుతున్నా, దాని కారణాలకు, కారకులకు సంబంధించిన విస్పష్ట రూపం నేటికీ తెలియకపోవడం ఆశ్చర్యంగానే వుంది. దహన చర్యల స్వభావాన్ని ఇంత త్వరలో కనుగొనడం సాధ్యం కాదని, మరికొంత వ్యవధి అవసరమని నిన్న పట్టణ పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర హోం మంత్రి అభిప్రాయపడుతున్నారు. మొత్తం అగ్నికాండను ఎవరో బుద్ధి పూర్వకంగానే ప్రారంభించినట్టు, వారికొక నిర్దిష్ట పథకం వున్నట్టు స్పష్టమైంది. కాని, అవి చేస్తున్న, చేయిస్తున్న వారెవరో, వారి అంతర్యం ఏమిటో మాత్రం నిగూఢంగానే వుండిపోయింది. అన్నిటి కంటె ప్రజలను కలవరపరుస్తున్న విషయ మిదే. ఈ కారణం చేతనే విజయవాడలోనే కాక, కృష్ణా జిల్లాలోని ఇతర పట్టణాలలోను, పల్లెటూళ్ళలోను కూడా ఒక విధమైన భయావహ వాతావరణం ఏర్పడింది. ఏ పూరిలో ఏ చిన్న సంఘటన జరిగినా పెక్కు రకాలుగా పుకార్లు వ్యాపించడం, ప్రజలు మరింత భీతులుకావడం జరుగుతున్నది.

ప్రస్తుతం అధికారులు జరుపుతున్న దర్యాప్తు త్వరలో ఫలించగలదని, దోషులు బయటపడగలరని ఆశిస్తున్నాము. నేటికీ చెదురుమదురుగా జరుగుతున్న సంఘటనలు ప్రమాదకరంగా పరిణమించకపోయినా, అవి బుద్ధిపూర్వక దుశ్చర్యలేనని, బాగ రూకంగా వుండడం వల్లనే ప్రమాదం వారింపబడిందని విస్మరించరాదు. ఇదే విధమైన జాగరూకతను ప్రజలు, అధికారులు కొనసాగించాలని కోరుతున్నాము.

శాసన మండలి ఎన్నికలు

తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానానికి అయిదురుగు పోటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూన్ 19— ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంనుంచి జరిగే ఎన్నికలో పోటీ చేయడానికి అయిదుగురు నామినేషన్లు దాఖలు చేశారు.

డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి (నెల్లూరు) శ్రీయుతులు వై. సి. రంగారెడ్డి (గూడూరు), సి. కృష్ణప్ప (మదనపల్లి), దువ్వూరు వెంకటకృష్ణారెడ్డి (పెద్దచెరువు), డి. శ్రీకృష్ణ (హైదరాబాద్) గార్లు నామినేషన్లు దాఖలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి జరిగే ఎన్నికలో పోటీ చేయడానికి నలుగురు వ్యక్తులు నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీయుతులు వేగూరు వెంకటప్పయ్య (నెల్లూరు), సింగరాజు రామకృష్ణయ్య, కొంగ్రపాక కమలరత్నం (తిరుపతి), పి. వెంకట్రామయ్యగార్లు నామినేషన్లు దాఖలు చేశారు.

డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి, శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగార్లు శాసన మండలిలో ప్రస్తుతం సభ్యులుగా వున్నారు.

నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు జూన్ 22 వ తేదీవరకు వున్నది.

రెండు నియోజకవర్గాలకు పోలింగ్ జూలై 12 వ తేదీన జరుగుతుంది.

అనపర్తి

పూర్వ విద్యార్థి సంఘం

అనపర్తి, జూన్ 19 — స్థానిక శ్రీ రామా రెడ్డి పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘ సమావేశం ఇటీవల జరిగినది. శ్రీ ద్వారంపూడి రాధాకృష్ణారెడ్డి పతాకావిష్కరణ చేశారు. స్కిట్ గేమ్సు జరిగినవి. మధ్యాహ్నం శ్రీ కర్రి దొరయ్యరెడ్డి అధ్యక్షతను సభ జరిగినది; సభలో ప్రియతమ నాయకుడు నెహ్రూ నిర్యాణానికి సంతాపంగా ఒక్క నిమిషం మౌనం పాటించారు. ఉపాధ్యక్షులు శ్రీ దాసిరెడ్డి నివేదికను సమర్పించారు. ప్రధాన అతిథి శ్రీ చావలి సూర్యనారాయణ ప్రసంగించారు.

బ్రహ్మచారులు, దేశంకోసం, కవి అనే నాటికలు ప్రదర్శించారు. విద్యార్థులకు యూనిఫారం ప్రదానం జరిగినది. శ్రీ సూర్యం వందన సమర్పణ గావించారు. ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు కె. దొరయ్యరెడ్డి. (అధ్యక్షుడు), కె. దాసిరెడ్డి (ఉపాధ్యక్షుడు). డి. వెంకటరెడ్డి (కార్యదర్శి). టి. కృష్ణారెడ్డి సమితి అధ్యక్షుడుగాను ఎన్నిక కాగలరని తెలుస్తున్నది.

"లావోస్‌లో పోరాటాన్ని విస్తృతం చేయడం మా లక్ష్యం కాదు"

-అమెరికా విదేశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, జూన్ 19—

లావోస్‌లో పోరాటాన్ని "విస్తృతం" చేయాలన్నది అమెరికా లక్ష్యంకాదని అయితే, తమ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలని భావించే వారికి అవసరమైన సహాయం చేయగలమని కమ్యూనిస్టులకు తెలియజేయడమే అమెరికా లక్ష్యమని విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అమెరికా విదేశసహాయం బిల్లుపై సెనేట్ విదేశ సంబంధాల సంఘం సమావేశంలో మాట్లాడుతూ లావోస్ విషయంలో అమెరికా జర్మనీకి వస్తు రూపంలో సహాయానికి, పర్యవేక్షక సంఘం స్వేచ్ఛగా పనిచేయడానికి వీలుగా విమానాల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమై వున్నదని ఆయన అన్నారు.

పాథెట్‌లావో సేనలు ఇటీవల ఆక్రమించుకొన్న ప్రాంతాల నుంచి వాటిని గెంటివేయడానికి అమెరికా కృత నిశ్చయంతో వున్నదని అధికారులు ఇక్కడ చెప్పారు. అయితే ఛాంగ్‌ఖే మీద విమానాల దాడులు ఇందుకు ఉద్దేశించినవి కావని కూడా వారు తెలియజేశారు.

జార్స్ మైదానంపై అమెరికాలో తయారైన టి-28 విమానాలు ఇటీవల పర్యవేక్షణ చర్యలు జరిపినందుకు క్షమాపణ చెప్పకొనవలసిన అవసరం వుందని తాము భావించడం లేదని కూడా అమెరికన్ అధికారులు స్పష్టం చేశారు.

లావోస్‌లో సంఘటనలు మరింత అధ్వాన్నం కావడానికి అమెరికా అంగీకరించాలదని కమ్యూనిస్టులకు స్పష్టం చేయడం అవసరమని తాము భావించామని వారు చెప్పారు. పరిస్థితి మరింత అధ్వాన్నమైన పక్షంలో విషమ పరిణామాలు ఏర్పడ గలవని వారు హెచ్చరించారు.

పాథెట్‌లావో స్థావరంపై లావోస్ విమానాల దాడి

వియన్‌టియన్, జూన్ 19 — జార్స్ మైదానానికి ఉత్తరంగా పాకేట్ కొండ పైగల పాథెట్‌లావో స్థావరంపై లావోస్ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం నిన్న దాడి చేసినట్టు సైనిక వర్గాలవారు తెలియజేశారు.

తటస్థ సేనలు ఆ ప్రాంతం నుంచి ఉపసంహరించుకొనవని రేడియో వార్తల వల్ల తెలుస్తున్నది. ఫౌతెట్ కాండ గత మూడు వారాలలోను నాలుగుసార్లు చేతులు మారింది.

గత రెండు రోజులుగా కాండపై జరుగుతున్న పోరాటంలో తటస్థ వాదులకు చెందిన 11 మంది మరణించారని, 30 మంది గాయపడినారని తెలియవచ్చింది.

ప్రిన్స్ సౌవన్న ఫౌమా లువాంగ్‌ప్రబాంగ్ పయనం

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా రాజాతో చర్చలు జరిపే నిమిత్తం నిన్న ఇక్కడనుంచి లువాంగ్ ప్రబాంగ్ వెళ్లారు.

తన ప్రతిపాదనలను సవరించడానికి పోలెండ్ అంగీకారం

లావోస్‌పై ఆరు రాజ్యాల సమావేశం జరగాలని తానుచేసిన ప్రతిపాదనకు పోలెండ్ త్వరలో సవరణలను సూచించగలదని లండన్‌లో అభిజ్ఞవర్గాలవారు అనుకొంటున్నారు.

అయితే, ఈ సవరణలు ఏ రూపంలో వుంటేనీ ఆ వర్గాలవారు తెలియజేయలేదు.

బ్రిటన్, సోవియెట్ యూనియన్, ఇండియా, కెనడా, పోలెండ్, లావోస్ మిత్రమ మంత్రివర్గంలోని మూడు పక్షాల నాయకుల మధ్య ప్రాథమిక సంప్రతింపులు జరగాలని ఇటీవల పోలెండ్ సూచించింది.

సోవియెట్ యూనియన్ ఈ ప్రతిపాదనను బలపరుస్తూ అట్టి సమావేశం జ్యూరిచ్‌లో జరగాలని పేర్కొన్నది.

బ్రిటన్ ఈ ప్రతిపాదనను సూత్రప్రాయంగా ఆమోదించింది.

విజయవాడలో అగ్ని ప్రమాదాలు

ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19—విజయవాడలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలకు ఎన్. జి. ఓ. ల అపోసియేషన్ కార్యవర్గం తీవ్రాందోళన వ్యక్తపరిచింది. అగ్ని బాధితులకు సానుభూతి తెలిపింది.

సత్వర సహాయ కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేసింది.

పరిపాలన సంస్కరణల కమిటీలో తమ సంఘానికి ప్రాతినిధ్యం యివ్వవలసిందుకు అసంతృప్తి వెలిబుచ్చారు. ఉద్యోగుల అవసరాలను తీర్చడానికి "వైట్‌కాలర్" అనే వర్గిక నడపడానికి నిర్ణయించారు.

తూర్పు తంజావూర్ జిల్లా అభివృద్ధి మండలి 17 వ తేదీన సమావేశమై ప్రధాని నెహ్రూ స్మారక చిహ్నంగా ఒక చైతన్యం నిర్మించాలని నిర్ణయించినట్టు తంజావూరు వార్త.

మలేసియా వివాదం:

మఫిలిండో రాజ్యాల శిఖరాగ్ర సభ వేడే ప్రారంభం: సుబాంద్రియో ప్రకటన

టోక్యో, జూన్ 19—

మలేసియా సమస్యపై మఫిలిండో రాజ్యాల శిఖరాగ్ర సభ రేపు ఉదయం ఇక్కడ ప్రారంభమౌతుందని ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రకటించారు.

మలేసియన్ సంక్షోభం పరిష్కారానికి జరగవలసిన శిఖరాగ్ర సభ అజెండా సరూపొందించడానికి విదేశాంగ మంత్రులు సమావేశమైన తర్వాత డాక్టర్ సుబాంద్రియో పైప్రకటన చేశారు.

ఈ శిఖరాగ్ర సభలో ఒక అంగీకారం కుదరడానికి అవకాశాలు గలవని నిరీక్షిస్తున్న ప్రెసిడెంట్ మకపాగల్ చెప్పారు.

మలేసియన్ భూభాగంనుంచి ఇండొనీసియా గెరిల్లా దళాల ఉపసంహరణ ప్రారంభమైనట్టు జాయ్ ప్రభుత్వంనుంచి వర్తమానం చేరడంతో సుకర్నో, మకపాగల్, టుంకు అబ్దుల్ రహ్మాన్‌ల శిఖరాగ్ర సమావేశానికి సుహృద్భావ వాతావరణం ఏర్పడింది.

ఇండొనీసియా సాయుధ దళాల ఉపసంహరణ పెనాంగ్ (సారవాక్) గస్తీకేంద్రం నుంచి ప్రారంభమైనట్టు వర్తమానం చేరిందని ప్రెసిడెంట్ మకపాగల్ తెలియజేశారు.

శిఖరాగ్ర సమావేశం రేపు ఉదయం 9-30 గంటలకు ప్రారంభమౌతుంది.

విదేశాంగ మంత్రులు రెండవసారి సమావేశం ప్రారంభమైన 15 నిమిషాలలో వారు

(మిగతా 3 వ పేజీలో)

నెల్లూరు జిల్లాలో సమితి ఎన్నికలు

11 చోట్ల నిలుపుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూన్ 19—కొత్తగా ఏర్పాటు చేయబడిన 21 పంచాయతీ సమితులలోని 11 సమితులలో కోఆప్షన్ సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఇంతవరకు నిలిపివేసిన మూలంగా నెల్లూరు జిల్లాలో 14 వ తేదీన జరగవలసిన పంచాయతీ సమితి ఎన్నికల కార్యక్రమం అగిపోయింది.

మరికొన్ని సమితులలోని ప్రజలు కూడా రిట్‌పిటిషన్లు చేయడానికి సన్నుకొన్నందున జిల్లాలోని మరికొన్ని పంచాయతీ సమితి ఎన్నికలు కూడా రద్దు కాగలవని తెలుస్తున్నది.

ఇంత వరకు కోవూరు, గూడూరు, సుబ్బారావుపేట, అత్మకూరు, బొదలకూరు, రాపూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, కావలి, వింజమూరు, ఉదయగిరి సమితుల ఎన్నికలు నిలుపుదల చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు చేసింది.

ప్రస్తుత పరిస్థితిని బట్టి శ్రీ అనంతత్తి వత్సల రెడ్డి ఇందుకూరుపేట పంచాయతీ సమితి అధ్యక్షులుగాను, శ్రీ వి. గోపాల కృష్ణయ్యనీంద్రరావ్ కుమార్ వెంకటగిరి సమితి అధ్యక్షులుగాను ఎన్నిక కాగలరని తెలుస్తున్నది.

సహకారోద్యమం

(1 వ పేజీ తరువాయి)

అంతేకాకుండా రిజర్వు బ్యాంకు దీర్ఘకాలిక ఋణ సహాయం విజ్ఞప్తులను సవరించాలని ఆయన చెప్పాడు.

అయిదు సంవత్సరాల కాలంలో చాలవారికా స్థానిక సంస్థల నిధులన్నింటిని సహకార రంగానికి అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినదని ఆయన చెప్పడం జరిగింది.

సెంట్రల్ బ్యాంకిల ఋణ సహాయం పరిమితులను పెంచాలని, రిజర్వు బ్యాంకు స్వల్పకాలిక ఆర్థిక సహాయం నిబంధనలను సవరించాలని కూడా ఆయన సూచించారు.

వినియోగదారుల సహకార సంఘాల గురించి ఆయన ప్రస్తావిస్తూ, తగిన నిధులు లభించని పరిస్థితిలో ఈ సంస్థలు వాణిజ్య రంగంలో ఆశించిన విజయాలను సాధించలేకపోయినవని, కోతల సమయంలో ఉత్పత్తి కేంద్రాలలో పెద్ద ఎత్తున సరకులను కొనుగోలు చేయడానికి వీలుగా వాటికి తగిన నిధులను సమకూర్చడం అవసరమని, ప్రభుత్వం అందజేస్తున్న సహాయంవల్ల ప్రభుత్వోద్యోగుల సహకార సంఘాలు, వినియోగదారుల సహకార సంఘాలు అన్నీ బాగా పనిచేస్తున్నవని ఆయన వివరించారు.

సమాజంలోని దుర్బలవర్గాలవారికి వ్యక్తిగత హామీపై ఋణ సహాయం చేయాలని ఆయన సూచించారు.

కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ వి. ఎన్. మూర్తి మాట్లాడుతూ, స్వార్థపరులనుంచి తమ ప్రయోజనాలను పరిరక్షించుకొనడానికి సహకార ఉద్యమం ప్రజలకు ఒక మంచి ఆయుధమని అభివర్ణించారు.

సమావేశం ప్రారంభానికి ముందు శ్రీ దేవీ శ్రీ నెహ్రూ ఆకస్మిక నిర్యాణాన్ని గురించి ప్రస్తావిస్తూ, సహకార ఉద్యమానికి ఆయన ఇతోధికంగా చేయూతనిచ్చారని జోహార్లను అర్పించారు.

రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ భట్టాచార్జీ, శ్రీ త్రివేదీ, శ్రీ తర్లోక్ సింగ్ (ప్లానింగ్ కమిషన్ సభ్యులు) శ్రీ వి. ఎన్. మెహతా, ప్రొఫెసర్ గాడ్గిల్, ప్రొఫెసర్ కార్వే తదితర ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, సహకారసంఘాల రిజిస్ట్రార్లు సమావేశంలో పాల్గొన్నారు.

మద్రాసు భవనాల (అద్దె, భూమి అజ్మాయిషీ) సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్రవేసినట్టు న్యూఢిల్లీ వార్త.

దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానం

రూపుమాపడంలో తగు సూచనలకై భద్రతా సంఘం సభ్యదేశాల నిపుణులకు అధికారం

న్యూయార్క్, జూన్ 19—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న దమన నీతిని రూపుమాపడానికి ఎట్టి చర్యలు తీసుకొనవచ్చునో పరిశీలించే నిమిత్తం భద్రతా సంఘం సభ్య దేశాలకు చెందిన నిపుణులకు అధికార మివ్వబడింది.

భద్రతా సంఘం నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో పై విధంగా తీర్మానించింది.

దక్షిణాఫ్రికా దమన నీతిని అణచివేయడానికి గల అవకాశాలపైనా, తీసుకొనే చర్యల వల్ల కలిగే ఫలితాలపైనా సాంకేతిక వాస్తవ పరిశీలన జరపడానికి తన సభ్యదేశాల నిపుణులకు భద్రతా సంఘం అధికార మిచ్చింది.

ఈ మేరకు బొలీవియా, నార్వేలు కలసి ప్రతిపాదించిన రుసూయిదా తీర్మానాన్ని భద్రతా సంఘం ఆమోదించింది.

తీర్మానానికి అనుకూలంగా ఎనిమిది వోట్లు వచ్చినవి. రష్యా, చెకోస్లొవాకియా, ఫ్రాన్స్‌లు రెండు హాజరైనవి.

ఈ తీర్మానంవల్ల దక్షిణాఫ్రికాకు విజయం కాని, అపజయం కాని రాలేదని, అయితే, దక్షిణాఫ్రికా దమన నీతిని పూర్తిగా అణచివేయడానికి తీసుకుంటున్న చర్యలలో భద్రతా సంఘం ఒక అడుగు వెనుకకు వేసినట్టుగా వున్నదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ తీర్మానం పైకి సమర్థమైనదిగా కనిపిస్తున్నప్పటికి దక్షిణాఫ్రికాపై త్వరలోనే ఆంక్షలు విధించే సూచనలు కానరానందువల్ల తిరిగి ఈ సమస్యను భద్రతా సంఘంలో లేవనెత్తగలమని ఆఫ్రికన్ దేశాల విదేశాంగ మంత్రులు ప్రకటించారు.

ఈ తీర్మానంలో దక్షిణాఫ్రికాపై విధించే ఆంక్షలు లేవని, ఇదిపూర్తిగా బలహీనంగాను, అసంతృప్తిగాను వున్నదని, అందుచేత తాము వోటింగులో పాల్గొన లేదని రష్యా, చెకోస్లొవాకియాలు పేర్కొన్నాయి.

దక్షిణాఫ్రికాపై సమర్థమైన చర్యలు తీసుకొనడానికి వ్యతిరేకిస్తున్న అమెరికా, బ్రిటన్‌లను రష్యా, చెకోస్లొవాకియాలు నిశితంగా విమర్శించాయి.

బ్రిటన్, అమెరికాలు ఈ తీర్మానాన్ని బలపరుస్తూనే, దక్షిణాఫ్రికాపై తీవ్ర చర్యలు గైకొనాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించాయి.

భద్రతా సంఘం సభ్య దేశాల నిపుణులు దక్షిణాఫ్రికా పరిస్థితిని పరిశీలించి సమర్పించే నివేదిక చిమర్శకు గురి కాబడేదిగా వుండరాదని అమెరికా, బ్రిటన్‌ల ప్రతినిధులు పేర్కొన్నారు.

ఇండియా తాత్కాలిక శాశ్వత ప్రతినిధి శ్రీ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించడంలో భద్రతాసంఘం విఫలమైనందుకు తన అసంతృప్తి వెల్లడించారు.

దక్షిణాఫ్రికాతో అన్ని దేశాలు వాణిజ్య సంబంధాలను త్రెంచుకొనాలని 1962 లో సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానానికి ఇండియా కట్టుబడి వుంటుందని శ్రీ సింగ్ ఉద్ఘాటించారు.

వెర్వోర్డ్ ప్రభుత్వం దమన నీతి కొనసాగించడానికి దక్షిణాఫ్రికాలో ఇతోధిక వాణిజ్య సంబంధాలు కలిగిన దేశాలు దాయత్త హెచ్చవలసి వుంటుందని అన్నారు.

మైసూర్ గవర్నర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేష్ 17 వ తేదీన కోలారు బంగారు గనులను సందర్శించినట్టు రాబర్ట్‌సన్‌పేట వార్త.

రాజ్యాంగం 15 వ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ రిట్

కలకత్తా, జూన్ 19 —పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ జతీన్ చక్రవర్తి 1963 రాజ్యాంగం 15 వ సవరణ చట్టాన్ని సవాల్‌చేస్తూ రాజ్యాంగం 226 అర్టికల్ క్రింద రిట్‌ను వేయడానికి అనుమతిని కోరుతూ కలకత్తా హైకోర్టులో దరఖాస్తు చేశాడు.

జస్టిస్ సిన్హా ఈ దరఖాస్తును స్వీకరించారు.

రాజ్యాంగం 15 వ సవరణవల్ల కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. కె. బోస్, మరి నలుగురు న్యాయమూర్తులు రిటైర్‌మెంట్ పరిమితి దాటిపోయినా ఇంకా ఆ పదవులలోనే వున్నారని దరఖాస్తుదారుడు పేర్కొన్నాడు.

హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచడానికి సవరణ చట్టం అవకాశం కల్పిస్తుంది.

సోషలిస్టు శక్తులు

కాంగ్రెస్‌లో చేరాలన్న సూచన ప్రమాదకరమని కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 19—పాలకవర్గంలోని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను ఎదుర్కొనడానికి వీలుగా ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలుగల ప్రజలు కాంగ్రెసులో చేరాలన్న సూచన ప్రమాదకరమైనదని, పూర్తిగా పొరపాటుతో కూడుకొన్నదని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పేర్కొన్నది.

"అభివృద్ధికాముక శక్తులు - కాంగ్రెసు" అన్న అంశంపై సమితి ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ సోషలిస్టు భావాలు గల వారు కాంగ్రెసులో చేరడంవల్ల పాలక వర్గం బహిర్గత సంఘటనగా మార్పు చెందగలదన్న అభిప్రాయం తప్పని హెచ్చరించింది.

తన లక్ష్యం సోషలిజం సాధనేనని కాంగ్రెసు భువనేశ్వర్ సమావేశంలో ప్రకటించినప్పటికి, ఆవరణ రూపంలోనే ఆ లక్ష్యాన్ని [ప్రస్ఫుటం] చేసికొనవలసివున్నదని తీర్మానంలో తెలియజేశారు.

హైదరాబాద్‌లో సినీ ప్రముఖులకు సన్మానం

హైదరాబాద్, జూన్ 19 — తెలుగు సినిమాలలో బహుమతులు పొందినవారిని ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ వారు 22 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు ఇక్కడ రవీంద్ర భారతిలో సన్మానిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి రాధమ్మ బహుమతి ప్రదానం చేస్తారు.



వైట్‌నదిపై అస్వాన్ వద్ద అనకట్ట నిర్మాణం (పాతికాలపు నుంచి తీసిన ఫొటో)

కనిగిరిలో మంచినీటి ఎద్దడి

ప్రజల కటకట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూన్ 19—మంచినీటి కొరత మూలంగా కనిగిరి ప్రజానీకం నానా అవస్థలు పడుతున్నారు. పట్టణంలో మంచినీటి గుట్టలుండి కేవలం అలంకారమయిన పెద్ద చెరువు పూర్తిగా ఎండిపోయింది.

పట్టణంలోని బావులు దాదాపు అన్నీ ఎండిపోయాయని, మంచినీటిఎద్దడి ఒకేసారిగా వున్నదని ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

కనిగిరి పౌరులకు సాన్నం చేయడమంటే ఒక విలాసంగా తయారయిందని ఒక పౌరుడు చెప్పాడు. ప్రజలు దూరప్రాంతం నుంచి లారీలు, బస్సులు, సైకిళ్ళపీద నీరు తెచ్చుకోవలసి వస్తున్నది. మంచినీటి ట్యాంకర్ ఏర్పాటు చేయవలసిందిగా పదే పదే ప్రజలు అభ్యర్థించారు. కాని ప్రయోజనం లేకపోయింది.

బందరులో అగ్ని ప్రమాదం వదంతులు

పౌరుల అప్రమత్తత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 19—బందరు, పరిసర ప్రాంతాలలో ప్రచారంలో వున్న అగ్ని ప్రమాదాల వదంతుల ప్రభావం ప్రతివారి హృదయంలోను గాఢంగా నాటుకొని భయభ్రాంతులను చేస్తున్నది. ఇంకా భయం తొంగిపోలేదు.

దానికితోడు 17 వ తేదీ మిట్టమధ్యాహ్నం స్థానిక దుస్తుంబాదలో ఒకరి దొడ్లో వున్న గడ్డివామి తగులబడిపోయినది. ఆ ఇంటి యజమాని, ఉద్దేశపూర్వకంగా దహనకాండ జరిపిన యువకుని కళ్ళారాచూశానని అగ్నిమాపక అధికారులతో చెప్పారట.

పట్టణంలో వున్న పేటలన్నిటిలోను రాత్రి పూట పహారాలు గట్టిగా ఏర్పాటు చేశారు. పగలంతా యంత్రంలాగా పనిచేసే భార్యాబిడ్డలను పోషించుకొంటూ, రాత్రి వేళల "చితివాడులు" వారినుంచి రక్షించబడడానికి అప్రమత్తతలోయువక బృందాలు గస్తీలు తిరుగుతున్నాయి. మైకులలో ఉత్సాహ, ఉత్తేజాలను కల్పించే వినాదాలు చేసుకుంటూ ప్రజలను జాగృతం చేస్తున్నారు.

పోలీసులు జీపులలోను, వ్యాన్లలోను పట్టణమంతా తిరుగుతూ అనుమానం తగిలిన కొత్తవారిని కస్టడిలోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఫలానా లేదిన ఫలానా పేట తగులబెడతామనే వదంతులవల్ల మరీ భయోత్పాతం కలుగుతున్నది. ఆ వార్తలు అనర్థమే అయినా ఏర్పడించిన వదంతుల వ్యవధిలో అగ్నిమాపకదళాలు ఆయా పేటలకు పోవస్తుండడం నిజంగా హర్షించదగిన విషయం.

ఏది ఏమైనా ప్రజలు భయపడినంతగా, వదంతులు ప్రచారంలో వున్నంతగా దహనకాండలుమాత్రం ఇక్కడ జరగడం లేదు. కనక ఇకమీదటచ్చే భయం ఇక్కడ ఏమాత్రం లేదని భావించబడుతోంది. అక్కడక్కడా పోలీసు బందోబస్తులు అలాగే వున్నాయి.

తుని మునిసిపల్ కమిషనర్‌కు వీడ్కోలు

తుని, జూన్ 19— తుని మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్. జె. సుందరరావు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ అసెసర్, కలక్టర్ హోదాలో బదిలీ అయిన సందర్భంలో తుని పురప్రముఖులు వారికి వీడ్కోలు యిచ్చారు. ఆ సందర్భంలో తుని మునిసిపల్ ఉపాధ్యాయ బృందం, అధ్యక్షులు, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది, కంట్రాక్టర్లు తేనీటి విందు చేశారు. సభకు శ్రీ గోవిందరావు (జుడిషియల్ మేజిస్ట్రేటు) అధ్యక్షత వహించారు.

మైయిన్‌రోడ్డు అభివృద్ధిలోను, ఆక్రమిత ప్రాంతాలను తిరిగి గ్రహించుటలోను, జిల్లా పరిషత్ నుంచి మార్కెట్టును గ్రహించుటలోను, శ్రీ మోహన్ డే కార్నరును ఏర్పరచుటలోను, ఓపెన్ ఎయిర్ థియేటరు నిర్మాణంలోను వారు చూపిన అవిరామ కృషికి అనేక మంది అభినందించారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో ఏ కమిషనర్‌కు జరగని విధంగా వారి చిత్రపటాన్ని కౌన్సిలు హాలులో శ్రీ గోవిందరావు ఆవిష్కరించారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ సుందరరావు కృతజ్ఞత వెలిబుచ్చారు.

కంకిపాడు సమితి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

విజయవాడ, జూన్ 19 — కంకిపాడు సమితి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నేడు కంకిపాడులో జరిగింది.

ఈ ఎన్నికలో శ

...స్కమీషన్ నివేదికపై ...ఖ్యానించడానికి ...శ్రీ కైరాన్ తిరస్కృతి

చండీగఢ్, జూన్ 19—

...న్ కమీషన్ నివేదికను ప్రచురించేవరకు దానిపై తానెటువంటి వ్యాఖ్యను చేయగలుచుకొనలేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ నిన్న ఇక్కడ ప్రవేశ కాంగ్రెస్ ...మితి సర్వసభ్య సమావేశంలో చెప్పాడు.

...న్ కమీషన్ నివేదికపై ... వ్యాఖ్యానించడానికి ... సమయం ... అన్నారు.

...రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ... ఉమ్మడి ... ఎన్నికల ఎన్నికలను నెల ... వ్యవసాయోత్పత్తిని రెట్టింపు ... ప్రస్తుతం పరిష్కరించవలసిన ... సమస్యలని ఆయన చెప్పాడు.

...ముఖ్యమంత్రి వదలిగుంచి వైదొలగిన ... ఆర్థిక పరిస్థితిని మెరుగు ... కి. రాష్ట్రపతి పాలన ప్రమాణాలను ... వారికి కృషి చేయగలనని ... తెలియజేశారు.

సి. సి. సి. అధ్యక్ష పదవి: స్వీకరించుకొనడానికి శ్రీ శర్మ సంసిద్ధత

...కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ... కైరాన్ స్వీకరించడానికి ... అంగీకరించనని సి. సి. సి. అధ్యక్షుడు శ్రీ భగవత్ దయాళ్ ... సమావేశంలో ప్రకటించాడు.

శ్రీ కైరాన్ వ్యక్తిగత విషయంలో ఢిల్లీలో ... ఉన్నట్లు గురించి శ్రీ శర్మ ... వివరణ ఇచ్చి ... అగౌరవం ... కైరాన్ అన్న ... కోరుకొంటున్నామని. కాబట్టి ... నడవాలని, ... ఆయన సిద్ధాంతాలను పరిరక్షించ ... అన్నాడు.

...పతంత్ర పార్టీ పక్షులు అకాలీదళ్ ... చేరి ఎలాంటి వ్యక్తి కాంగ్రెస్ ... పార్టీ కొత్త నాయకుడిగా వుండాలని ... చేయడం ... కలిగిస్తున్నదని ... చెప్పారు.

...ప్రధానంత్రి పక్షులు కాంగ్రెస్‌లో చేర ... విలీనం తమ పార్టీని రద్దుచేశారని. ... వగుంటా వారు కాంగ్రెస్‌లో చేరడానికి ... సిద్ధంగా లేరని ఆయన అన్నారు.

...కాన్ కమీషన్ నివేదికను గురించి అయన ... ప్రస్తావిస్తూ అది చెబుతగిన, ... ఉపయోగపడేలా శ్రీ కైరాన్ తమకు ... లేని నాయకుడని ప్రకటించారు.

కైరాన్ సేవలను సి. సి. సి. జోహార్లు

శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ గత ఎనిమిది ... సంవత్సరాలుగా పంజాబ్ రాష్ట్రానికి ... మూల్యమైన సేవలను చేశారని సి. సి. సి. జోహార్లను అర్పించింది.

శ్రీ కైరాన్ దృఢ సంకల్పంతో వ్యవహరించే వారని, ఆయన నాయకత్వం క్రింద ... రాష్ట్రం విద్యా, వ్యవసాయం, ... ఆర్థిక అభివృద్ధి రంగాలలో తిరుగులేని ... గతిని సాధించినదని సి. సి. సి. ఒక ... లో పేర్కొన్నది.

రాష్ట్రానికి సమర్థవంతమైన, సుస్థిరమైన ... పాలన వ్యవస్థను ఏర్పరచిన ఘనత ... కైరాన్‌దేనని. మతతత్వం, అభివృద్ధి ... శక్తులను అణచి వేయడంలో ... విజయం పొందారని తీర్మానంలో ... పేర్కొంది.

...న్ని ప్రతిపాదించిన వెంటనే తిరుగు ... సభ్యుడు శ్రీ ప్రీతమ్‌సింగ్ లేచి ... స్వల్పంగా రాజీనామా చేయ ... కమీషన్ తీర్పును పురస్కరించుకొని ... రాజీనామా ఇచ్చారని అన్నాడు. ... సమావేశంలో కొంత గందరగోళం కలిగించింది.

...శి, నివ్వాన్ని ఓటింగుకు పెట్టి ... దాని ఏకగ్రీవంగా ఆమోదించడం ...

ఆస్ట్రేలియా యూనివర్శిటీలో ప్రవేశానికి దరఖాస్తులు

సిడ్నీ, జూన్ 19—ఆస్ట్రేలియా ... యూనివర్శిటీలో వివిధ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించే గడువు జూన్ 30 నుంచి 30 వ తేదీ వరకు పొడిగించారు.

అహార ధాన్యాల టోకు ధరల నిర్ణయం

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించగలరట

న్యూఢిల్లీ, జూన్ 19—త్వరలో ఇక్కడ జరుగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణీత పద్ధతిపై ఆహార ధాన్యాల కొనుగోలు, గరిష్ఠ టోకు ధరల నిర్ణయం, టోకు వాణిజ్యం లైసెన్సింగ్ ఉత్తర్వులను జారీచేయడం మున్నగు విషయాలను గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

జూన్ 24 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో మంచాల ఎదాన్ లమలు జరుగుతున్న రీతి, నివిడమంచలాలలోని లోటు ప్రాంతాలు మిగులు ప్రాంతంనుంచి తేలికగా ఆహార పదార్థాల సరఫరా మున్నగు విషయాల గురించి కూడా చర్చిస్తారు.

ధరల పెరుగుదలకు సంబంధించిన పనుల్ని ఇనుమడింపచేసి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ధరల నియంత్రణ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన కమిటీ ఈవరకే చర్చించినవి.

ఈ కమిటీలు చేసిన కొన్ని సిఫార్సులను గురించి ముఖ్యమంత్రుల సమావేశం చర్చించ గలరని తెలుస్తున్నది.

ఇప్పటివరకు కోయంబత్తూరు కమీషనరేట్‌లో వున్న దారుణకాండ నివారణ కేంద్రం "హంగోరా" ఈ 19 వ తేదీన గోవా పర్వతం ఆగోలోకు మారాడు. "హంగోరా" కేంద్రం నిర్మాణపు పై చిత్రంలో చూడవచ్చు

మధ్యప్రదేశ్‌నుంచి మహారాష్ట్రకు బియ్యం రవాణా

న్యూఢిల్లీ, జూన్ 19— మధ్యప్రదేశ్ నుంచి రోజుకు 1500 టన్నుల చొప్పున మహారాష్ట్రకు బియ్యం సరఫరా ప్రారంభమైనది.

బొంబాయి నగరం, తదితర ప్రాంతాలలో ఏర్పడిన ఆహార ధాన్యాల కొరతను తీర్చడానికి లక్షటన్నుల బియ్యం, గోధుమను రేటాయించాలని మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించింది.

ఆహార ధాన్యాల సంసిద్ధిలో వచ్చిన పుండలంగా ఏర్పడిన మధ్య ప్రదేశ్ మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల సివిల్ సప్లయిస్ శాఖ మంత్రులతో సంభాషణలు జరిపిన పిమ్మట కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పై విషయాన్ని ప్రకటించాడు.

ఈ ఏర్పాట్ల వల్ల మహారాష్ట్రలో ప్రస్తుత మేర్పడిన గడ్డు పరిస్థితి తగ్గిపోగలదని తాను ఆశిస్తున్నానన్నాడు.

"బడుగు దేశాల ప్రగతికి సోషలిజమే శరణ్యం"

ఈ సత్యాన్ని చాటిచెప్పిన జవహర్‌లాల్‌కు రష్యన్ విద్యావేత్త ఉల్వనోవ్‌స్కీ జోహార్లు

మాస్కో, జూన్ 19

బడుగు దేశాల అభివృద్ధికి సోషలిజమే శరణ్యమని చాటిచెప్పిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు సోవియెట్ విద్యావేత్త ప్రొఫెసర్ ఆర్ ఎ ఉలియనోవ్‌స్కీ జోహార్లర్పించారు.

'నవ భారత నిర్మాత నెహ్రూ' అనే వ్యాసంలో ప్రొఫెసర్ ఉలియనోవ్‌స్కీ పై విధంగా పేర్కొన్నాడు.

శ్రీ నెహ్రూ 1927 లో స్వప్రభావంగా మాస్కో సందర్శించినప్పుడు తాను ఆయనతో సమావేశం జరిపానని ఉలియనోవ్‌స్కీ చెప్పదించారు. అతర్వాతకూడా ఈయన అనేక సార్లు శ్రీ నెహ్రూను కలుసుకున్నాడు.

భారత ప్రజల ప్రియతమ నాయకుడు, మహా మేధావి, సహృదయుడు అయిన శ్రీ నెహ్రూ అస్తమించిన వార్తను ఎవరూ విశ్వసించలేరని ఆయన తన వ్యాసంలో వ్రాశారు.

భారత ప్రజల సముద్ధరణను, స్వాతంత్ర్య సాధనకు శ్రీ నెహ్రూ 30 సంవత్సరాలపాటు ఎనలేని కృషిచేశారని ఆయన పేర్కొన్నారు.

ప్రొఫెసర్ ఉలియనోవ్‌స్కీ తనవ్యాసంలో ఇంకా ఇలా వివరించాడు :

"భారతదేశంనుంచి యూనియన్ జాక్ (బ్రిటిష్ పతాకం)ను కార్యతంగా తొలగించడానికి 1947 ఆగస్టు 14 వ తేదీన శ్రీ నెహ్రూ ఢిల్లీలోని ఎర్రకోటపై భారతజాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

"మహాత్మా గాంధీకి సహోదరుడుగానూ, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ నాయకుడుగా వున్న శ్రీ నెహ్రూపై, స్వతంత్ర భారతదేశానికి రూపు రేఖలు దిద్దవలసిన గురుతర భారంపడింది.

"శ్రీ నెహ్రూ దాదు ప్రతిపాదించిన సోషలిస్టు సమాజ నిర్మాణానికి శాస్త్రీయ నిర్మాణ మిచ్చడంలో విఫలమైనారని చెప్పక తప్పదు.

"బడుగుదేశాల అభివృద్ధికి పెట్టుబడిదారీ విధానం తగదని శ్రీ నెహ్రూ అంగీకరిస్తూనే, ప్రజలను దుర్విధినుంచి సుఖకర పరిస్థితికి తీసుకుని వెళ్ళే మార్గం శాస్త్రీయ సోషలిజం ఒక్కటేనన్న వాస్తవాన్ని అంగీకరించలేదు.

"శ్రీ నెహ్రూ సాహసోపేత సూత్రాలు ఏ విధంగా వున్నప్పటికీ పెట్టుబడిదారీ విధానంలోని సాంఘిక వ్యతిరేకమైన అంశాలన్నింటినీ విమర్శించడమే గాక, ఈ విధానం ఇండియాకు ఎంతమాత్రం పనికిరాదని చాటి చెప్పారు.

"ఇండియాలో నున్న గుత్త పెట్టుబడిదారులను ఆయన వ్యతిరేకించారు. సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించాడు. బలవత్వాన్ని ఖండించారు. దాడిని విముక్తి ఉద్యమాలను బలపరచాడు. ప్రపంచంలోని పీడనకు కృషి చేశాడు. ఇవన్నీ శ్రీ జవహర్‌లాల్‌కు భారతదేశంలో అత్యంత గౌరవనీయుడైన పదవీ నాయకుడుగా చేయడానికి కారణమైనాయి.

"సామ్రాజ్యవాద, బలవత్వాన్నితీవ్రంగా ప్రతిఘటించిన నాయకుడుగాను, నవభారత నిర్మాతగాను శ్రీ నెహ్రూ మన స్మృతి పథంలో సదా నిలిచివుంటారు. కాని ఇప్పుడు మహనీయుడు అస్తమించాడు, భారతప్రజలు తమ ప్రియతమ నాయకుని రష్యన్‌లు తమ సన్నిహిత మిత్రుని కోల్పోయారు ఇండియా, రష్యాల మధ్య శ్రీ నెహ్రూ నెలకొల్పిన స్నేహసంబంధాలు సహకారం మున్ముందు కూడా పెంపొందగలవని రష్యన్లు ఆశిస్తున్నారు.

నెహ్రూ అలీన విధానం

"శ్రీ నెహ్రూ చేపట్టిన అలీన విధానం ప్రశంసార్హమైనది. వైనాలో సరిహద్దు సంఘర్షణ ఏర్పడినప్పుడు దానిని అవకాశముగా తీసుకుని అభివృద్ధి నిరోధక శక్తులు, అట్టిరాజకీయ పక్షాలు ఇండియాను సర్వభుత రాజ్య కూటంలోకి లాగాలని విశ్వప్రయత్నం చేసినప్పటికి శ్రీ నెహ్రూ అలీన విధానాన్ని విడనాడలేదు.

"పైగా ఈ అభివృద్ధి నిరోధక శక్తులు అయన రాజీనామా చేసే పరిస్థితికి విగడార్చడానికి కూడా ప్రయత్నించిన వత్తిడి తెచ్చి, జన సంఘం, హిందూ మహాసభ, స్వతంత్రపార్టీ అను చెందిన నాయకులలోను, కాంగ్రెసులోని మితవాద వర్గం నాయకులలోను, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నించాయి.

"కాని 1963 ఫిబ్రవరి 27 వ తేదీన, శ్రీ నెహ్రూ పార్లమెంటులో మాట్లాడుతూ, ఇండియా స్వాతంత్ర్యానికి, స్వేచ్ఛకు, సార్వభౌమత్వానికి గ్యారంటీగా వున్న అలీన విధానాన్ని విడనాడబోదని స్పష్టీకరించారు.

"నెహ్రూ మార్క్సిస్టు కాదు"

"శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ శ్రామికవర్గ ప్రతినిధి కాదు. అయన మార్క్సిస్టుకూడా కాదు. పైగా అయన అనేకసార్లు మార్క్సిజానికి వ్యతిరేకంగా మాట్లాడాడు.

కాని నిరోధాక విధానానికి సంబంధించిన ప్రవర్తనలోను భారతదేశంలోని అధికసంఖ్యాకుల ప్రయోజనాలు ఇమిడి వుంటాయి. ఇదే అయన విధానంలోగల ప్రత్యేకత. పరిస్థితిని వాస్తవ రూపంలో అర్థం చేసుకునే ఆయన తన విధానాలను రూపొందించేవారు.

మిశ్రమ ఆర్థిక విధానం

"ప్రైవేట్ పరిశ్రమలు గురించి శ్రీ నెహ్రూ అభిప్రాయాలను తెలుపుతూ,

"ప్రైవేట్ రంగమంటే మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం రంగంలోనూ వుండే ప్రైవేట్ రంగమని శ్రీ నెహ్రూ అభిప్రాయం అయితే ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ పెట్టుబడుల ఆధిపత్యాన్ని అయన వ్యతిరేకించారు.

"రోపడికి అలవాలమైన పెట్టుబడిదారీ విధానం 45 కోట్ల మంది గల భారత దేశానికి నాయకత్వం వహించరాదని శ్రీ జవహర్‌లాల్ ఉద్ఘాటించారు. దేశాన్ని త్వరితగా పారిశ్రామిక వంతం చేయడం విశేష జన సామాన్యానికి కొద్దిమంది కోటీశ్వరులకు మధ్యగల ఆర్థిక వ్యత్యాసాన్ని తొలగించడం ఇవే దేశాభివృద్ధికి మార్గాలని అయన స్పష్టీకరించారు.

మలేసియా సమస్య

(2 వ పేజీ తరువాయి)

శిఖరాగ్ర సభ అజెండాపై ఒక అంగీకారానికి వచ్చారు.

అజెండాలోని అంశాలు ఇవి :

1. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడం.
2. ప్రస్తుతం వున్న సమస్యల శాంతియుత పరిష్కారానికి గల ప్రతిపాదనలను పరిశీలించడం.

తొలి వార్తలు

మలేసియన్ బోర్నియో నుంచి ఇండోనేసియా గెరిల్లాల ఉపసంహరణకు సంబంధించిన వార్త అధికార రీత్యా ఇక్కడకు చేరనందువల్ల నేటి ఉదయం జరగవలసిన విదేశాంగ మంత్రుల సమావేశం వాయిదా పడినదని సాల్వాడార్ లోపెజ్ ప్రకటించాడు.

32 మంది ఇండోనేసియా గెరిల్లాల పారాచూట్ దాటి ఇండోనేసియన్ బోర్నియోకు వెళ్ళినట్లు బోర్నియోకు వార్తలు చేరినవెంటనే ఈ సమావేశం ప్రారంభం కాగలదని అయన చెప్పారు.

బోర్నియో అడవులలోవున్న గెరిల్లాలు సింగపూరు వద్దకు వచ్చినట్టు థాయిలాండ్ విదేశాంగశాఖ ద్వారా నేటి ఉదయం ఇక్కడకు వార్తలు చేరాయి.

మెనేడువద్దగల సరిహద్దు సర్వేపేక్షక కేంద్రానికి అడుమైళ్ళ దూరంలోగల అడవి నుంచి 32 మంది సాయుధులైన ఇండోనేసియన్‌లు ఉపసంహరించుకొన్నట్టు కుచుక్ నుంచి రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నాడు.

విన్న చర్చలు జరగబోవని, ఇండోనేసియన్ గెరిల్లాల ఉపసంహరణ జరుగుతున్నట్టు అధికారరీత్యా వార్తలు చేరిన వెంటనే స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు తిరిగి చర్చలు ప్రారంభం కాగలవని పిలిప్పీన్స్ ప్రత్యేక దూత సాల్వాడార్ లోపెజ్ ప్రకటించారు.

అలా కాని పక్షంలో ఇండోనేసియా గెరిల్లాల ఉపసంహరణవార్త చేరిన 90 నిమిషాలలో విదేశాంగ మంత్రుల సమావేశం జరగగలదని కూడా అయన అన్నారు.

విదేశాంగ మంత్రులు రెండవసారి సమావేశమైనప్పుడు శిఖరాగ్ర సభ అజెండాను రెండవ అజెండాగా ఆమోదించగలరని అభిజ్ఞవర్గాల వారు అనుకుంటున్నారు.

మూడు రాజ్యాల అధినేతలు మొట్టమొదట సారిగా రేపు సాయంత్రం సమావేశం కాగలరని కూడా వారు భావిస్తున్నారు.

మలేసియా, ఫిలిప్పీన్స్ మంత్రుల సమావేశం

మలేసియన్ ఉత్తర బోర్నియోపై తమకు హక్కు కలదని ఫిలిప్పీన్స్ చేస్తున్న వాదనను గురించి మలేసియన్, ఫిలిప్పీన్స్ మంత్రులు నిన్న ఒక గంటసేపు సంభాషణలు జరిపారు.

ఈ విషయమై తాము ఇంకా చర్చలు జరపగలమని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి మారో మెండెజ్ చెప్పారు.

నిన్నటి ఉదయం జరిగిన మనీలిండో రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో మలేసియా-ఇండోనేసియా సరిహద్దులో గెరిల్లాల ఉపసంహరణను పర్యవేక్షించడానికి అవసరం మూడు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అంగీకరించారు.

విదేశాంగ మంత్రుల నిర్ణయం మేరకు మలేసియా-ఇండోనేసియా సరిహద్దులో అవసరం మరి మూడు పర్యవేక్షక కేంద్రాలను ఏర్పాటుచేసే విషయమై ఇండోనేసియా, మలేసియా ఉన్నత రక్షణ అధికారులు నిన్న సాయంత్రం ఇక్కడ చర్చలు జరిపారు.

ఇండోనేసియా గెరిల్లాల ఉపసంహరణ ప్రక్రియ జరిగిన నిమిత్తం ఏర్పడ్డ ప్రాంతాలలో పర్యవేక్షక కేంద్రాలను ఏర్పాటు చేయవలసింది ఈ ఉన్నతోద్యోగులు నిర్ణయిస్తారు.

థాయిలాండ్ నాయకుని ప్రకటన

ఇండోనేసియా గెరిల్లాల ఉపసంహరణ ఆయుధ్రవంగా కొనసాగుతున్నట్టు ఇండోనేసియా, మలేసియాలు, ఫిలిప్పీన్స్‌లు గట్టిగా విశ్వసించేవరకు తమ ప్రతినిధులు ఇండోనేసియా, మలేసియా భూభాగాలపై పుండగలరని ఉపసంహరణను పర్యవేక్షిస్తున్న థాయిలాండ్ జట్టు నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ హరికిట్ మయలార్పా నిన్న కౌలాలంపూర్‌లో ప్రకటించాడు.

బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

దిబ్రూగఢ్, జూన్ 19— బ్రహ్మపుత్ర నీటిమట్టం దిబ్రూగఢ్ వద్ద నిన్న సాయంత్రం ప్రమాదస్థాయి దాటింది. పట్టణంవద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం 342 అడుగులు వుంది.

బ్రహ్మపుత్ర ఉపనదులైన దిహింగ్, దిహల్, దిఖోంగ్, దికాంగ్, జియాభిల్ నదులుకూడా పొంగినవి.

మైసూరు విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి జూన్ 17 వ తేదీన అసెంబ్లీలో మాట్లాడుతూ, భవిష్యత్తులో మిడిల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులుగా పట్టభద్రులను మాత్రమే నియమించడానికి నిశ్చయించినట్టు తెలియజేశారని బెంగుళూరు వార్త.

ఒడిశాగవర్నరు శ్రీ నెహ్రూ లభిప్రాయం అయితే ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ పెట్టుబడుల ఆధిపత్యాన్ని అయన వ్యతిరేకించారు.

"రోపడికి అలవాలమైన పెట్టుబడిదారీ విధానం 45 కోట్ల మంది గల భారత దేశానికి నాయకత్వం వహించరాదని శ్రీ జవహర్‌లాల్ ఉద్ఘాటించారు. దేశాన్ని త్వరితగా పారిశ్రామిక వంతం చేయడం విశేష జన సామాన్యానికి కొద్దిమంది కోటీశ్వరులకు మధ్యగల ఆర్థిక వ్యత్యాసాన్ని తొలగించడం ఇవే దేశాభివృద్ధికి మార్గాలని అయన స్పష్టీకరించారు.

స్వీడిష్ రాయబారి శ్రీ క్లాస్ బ్రూక్ షహరాన్‌పూర్‌లో మంగళవారం నాడు పేపర్ టెక్నాలజీ స్కూల్‌కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఈజిప్టు సైనిక బలం

పెంచరాదన్న అమెరికా, బ్రిటన్‌ల విజ్ఞప్తికి ప్రెసిడెంట్ నాసర్ తిరస్కృతి

కయిరో, జూన్ 19—

ఐక్య ఆరబ్ రిపబ్లిక్ సైనిక దళాల సంఖ్యను పెంచరాదని అమెరికా, బ్రిటన్‌లు చేసిన విజ్ఞప్తిని ప్రెసిడెంట్ నాసర్ త్రోసిపుచ్చారు.

అరబ్ ప్రపంచంలో ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదుల కీలుబొమ్మగా వుంటూ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లనుంచి ఆయుధాలను పెద్దసంఖ్యలో పొందుతున్నదని నాసర్ ఉద్ఘాటించారు.

ప్రెసిడెంట్ నాసర్ నిన్న ఇక్కడ సైనిక అకాడమీలో జరిగిన సభలో మాట్లాడుతూ ఈజిప్టు ఇప్పటివరకు పొందిన అయుధాలతో సంతృప్తిపడాలని అమెరికా, బ్రిటన్‌లు చేస్తున్న వాదాన్ని తానుఖండించనని, 1948 లో జరిగిన దాడిని ఉపద్రవాన్ని ఎన్నటికీ విస్మరించలేనని (ఇజ్రాయెల్ స్థాపన) చెప్పారు.

ఈజిప్టుకు అనేక రకాల అయుధాలు, రాకెట్లు పెద్దమొత్తాన సరఫరా అవుతున్నవని, అంతేగాక స్వయంగా రాకెట్లు, యుద్ధ విమానాలను తయారు చేస్తున్నదని అమెరికా, బ్రిటన్‌లు ప్రచారం చేస్తున్నవని, దీనివల్ల ఇజ్రాయెల్ వద్ద అయుధాలే లేవని సామాన్య పాఠకుడు అపోహపడే అవకాశం కలదని నాసర్ పేర్కొన్నాడు.

సూయజ్ కాలువ ప్రాంతంలో తన సేనలను వుంచిన పక్షంలో తన రాజకీయ వ్యూహానికి, లక్ష్యాలకు ప్రయోజనకరంగా వుండదని గుర్తించిన తర్వాతనే బ్రిటన్ తన సేనలను సూయజ్ నుంచి తరలించినవని నాసర్ చెప్పారు.

ఎమెన్‌లో యుద్ధ జ్వాలలు ప్రజ్వరిస్తున్నవని, అయినప్పటికి అక్కడి రిపబ్లికన్ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల చక్రాలు త్రిప్పి కొట్టగలదని అయన వ్యాఖ్యానించారు.

ఎమెన్‌లో వున్న ఈజిప్టు దళాలు త్రమేణా తిరిగి వస్తున్నవని, అక్కడి మన వ్యవహారాలు తీరిపోయినవని అయన పేర్కొన్నారు.

ఈజిప్టు నుంచి బ్రిటిష్‌వారు వైదొలగిన సందర్భాలను సంబంధించిన ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంలో నాసర్ ప్రసంగించారు.

నిన్న దేశంలోని ప్రభుత్వకార్యాలయాలు వ్యాపార సంస్థలు మూసివేయబడినవి. పెద్ద నగరాలలో సైనికదాడులు జరిగినవి.

ఇరాక్‌లో కొత్త మంత్రివర్గం ఏర్పాటు

దీరూట్, జూన్ 19—లెఫ్టినెంట్ జనరల్ తాహిర్ నాయకత్వాన ఇరాక్‌లో కొత్త మంత్రివర్గం ఏర్పడినట్టు బాగ్దాద్ రేడియో నిన్న ప్రకటించింది.

పాత మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన కర్నల్ అబ్దుల్ తామిర్, అంతరంగిక పాలనా శాఖ మంత్రిగా పనిచేసిన బ్రిగేడియర్ రషీద్‌లు కొత్తమంత్రి వర్గంలో కూడా అదే శాఖలను నిర్వహిస్తారు.

జనరల్ సేహియా నిన్న తన రాజీనామాను ప్రెసిడెంట్ ఆరిఫ్‌కు సమర్పించారు. తాను రాజీనామా చేసినప్పటికి గతంలో ఆరబ్ రిపబ్లిక్‌లో చేసుకున్న ఒప్పందం అమలు జరగగలదని జనరల్ సేహియా చెప్పారు.

ఇరాక్ ప్రధాని రాజీనామా

కయిరో, జూన్ 18— ఇరాక్ ప్రధాన మంత్రి జెహర్ సేహియా నిన్న రాత్రి తన రాజీనామాను ప్రెసిడెంట్ ఆరిఫ్‌కు అందజేసినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

రష్యా వ్యవసాయ రంగం పురోగతి

ప్రధాని కృశ్చేవ్ వివరణ

కోపెన్‌హేగన్ (డెన్మార్క్) జూన్, 19—వచ్చే ఏడెనిమిదేళ్ళలో రష్యాలో వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తేలేవి పక్షంలో తాను కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయగలనని ప్రధాని కృశ్చేవ్ నిన్న ఇక్కడ అన్నాడు.

కృశ్చేవ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ రష్యా స్వయం సమృద్ధిని సాధించగలదని, ఎగుమతి దేశం కాగలదని పత్రికలు సృష్టంగా వ్రాయవచ్చు నని చెప్పారు.

"మేము సోషలిస్టు విధానాన్ని అనుసరిస్తున్న కారణంగానే కొన్ని వైరుధ్యాలు సంభవించినవని చెబుతున్న వారి నోళ్ళు కట్టించగలము" అని కృశ్చేవ్ ఉద్ఘాటించారు.

పశ్చిమ జర్మనీకి జర్నలిస్టుల పయనం

మద్రాస్, జూన్ 19— పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ఆహ్వానంపై "మాతృభూమి" (ఎర్నాకులం) ఎడిటర్ శ్రీ వి. అర్. ఎనన్, "హిందూస్తాన్ టైమ్స్" మద్రాస్ ప్రతినిధి శ్రీ కె. ఎస్. రామానుజం, హైదరాబాద్ ఇంగ్లీషు దినపత్రిక "స్టెయిలీ న్యూస్" ఎడిటర్ శ్రీ వి. బి. రాజాగ్రహ్ 17 వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి ఆ దేశంలో రెండువారాలపాటు పర్యటించడానికి వెళ్ళారు.

ఈ ముగ్గురు జర్నలిస్టులు ప్రాంక్‌ఫర్ట్, బాన్, హామ్‌బర్గ్, వర్జిమ్ బెర్లిన్, మ్యూనిచ్, హానోవెర్, కొలోన్‌లలో పర్యటిస్తారు. వారు బ్రిటన్, తదితర యూరప్ దేశాలలో కూడా పర్యటిస్తారు.

భారత నౌకాదళం రెండవ నౌకా వైమానిక కేంద్రం "హంగ"కు గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మాల్కొరావు సదేవ్ శనివారం 18 వ తేదీన ప్రారంభోత్సవం చేసినట్టు వార్త.

వాణిజ్యాభివృద్ధికి సమగ్రమైన సంస్థ

సమితి ఆధ్వర్యాన ఏర్పాటు చేయడంలో జెనీవా సభ సాధించిన ఘన విజయం

జెనీవా, జూన్ 19—

ఐక్యరాజ్యసమితి అండదండలతో నిర్వహించబడే విధంగా ప్రపంచ వాణిజ్యాభివృద్ధి సంస్థను సమగ్రమైన రూపంలో స్థాపించడానికి జెనీవా మహాసభలో పునాదులు వేయబడినవి.

ఐక్యరాజ్యసమితి గత 19 సంవత్సరాలుగా అంతర్జాతీయ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించింది. ఇకనుంచి ఈ సంస్థ ప్రపంచ వాణిజ్య రంగంలోకూడా గణనీయమైన పాత్ర వహిస్తుందని భావించవచ్చు.

వాణిజ్యాభివృద్ధి విషయంలో సమితి తోడ్పాటుగల అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని ప్రపంచంలోని అనేక అభ్యుదయ కాముక దేశాలు చిరకాలంగా కోరుతున్నప్పటికీ, కొన్ని దేశాలలోని స్వప్రయోజనపరులు, కార్మికోద్యమాలు ఈ ప్రతిపాదనను త్రోసిపుచ్చాయి. ప్రసిద్ధ అర్థికవేత్తలు ఈ వాణిజ్య సంస్థ ప్రయోజనాలను వివరించినప్పటికీకొన్ని దేశాలలోని కార్మిక సంఘాలవారు భయం, సందేహాలతో దీనిని వ్యతిరేకించారు. కాని ఈ భయం, సందేహాలన్నీ జెనీవా నగరలో పటాపంచలైనవి.

ఈసమగ్రమైన సంస్థ బడుగుదేశాల ఆర్థిక వికాసానకు, బడుగు దేశాలకు, సంపన్న దేశాలకు మధ్య వాణిజ్య రంగంలోగల తీవ్ర వ్యత్యాసాన్ని తగ్గించడానికి తోడ్పడగలదని ఇండియా ప్రతినిధి శ్రీ మనూభాయ్ షా, బ్రిటిష్ ప్రతినిధి ఎడ్వర్డ్ హీత్, తదితర ప్రముఖులు వివరించిన తర్వాత గడచిన వారాంతంలోగాని చర్చల పరిస్థితి చక్కబడలేదు.

వాణిజ్య రంగంలో విస్తృతమైన, సమగ్రమైన సంస్థను స్థాపించడంలోనే గాక, ప్రపంచ వర్తకంలో ప్రముఖంగా ప్రఖ్యాత ఆర్థిక వేత్తలను ఒకే వేదికపైకి తెచ్చి ప్రపంచ దేశాలను, ముఖ్యంగా బడుగు దేశాలను ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనడంలో జెనీవా సభ తోడ్పడింది.

అంతర్జాతీయ వాణిజ్య రంగంలో బడుగు దేశాలు విశేషంగా పాల్గొనగలిగే నిమిత్తం పరిణామ పెచ్చుపెరిగిపోతున్న టారిఫ్ నిబంధనను వడలించడంలో ఈ మహాసభ సత్ఫలితాలను సాధించింది.

టారిఫ్ సుంకాలను తగ్గించడానికి చివరకు వాటిని తొలగించడానికి మరికొంత కాలం పట్టవచ్చును కాని, బడుగు దేశాల వస్తువుల ఎగుమతులను అటంకపరచడానికి ఇప్పుడు మరే దేశంగాని సాహసించలేదు.

వాణిజ్య రంగంలో ఇప్పుడున్న అనేక రకాల నిబంధనలు, ఆటంకాలు పూర్తిగా తొలగిస్తూవడానికి మరి పదేళ్ళ కాలం పట్టవచ్చునని భావిస్తున్నారు.

అయితే 1. సరుకులు. 2. ఉత్పత్తిదారులు, 3. చిన్నఉత్పత్తి దారులు - వీరి సమస్యలపై పరిశీలించే మూడు సంఘాలు గత పదిహేనేళ్ళుగా వాణిజ్య రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడానికి కృషిచేస్తాయి.

బడుగు దేశాల ఎగుమతులకు ప్రాధాన్యం

బడుగు దేశాల వస్తువులు ఎగుమతి కావడంలో ప్రాధాన్య మివ్వాలన్న ప్రతిపాదనపై మహాసభలో సాధారణ అంగీకారం కుదిరింది. అయితే ఈ విషయమై పరిశీలించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు.

జెనీవాసభ సత్ఫలితాలు సాధించడానికి 75 బడుగు దేశాల సమైక్య కృషే కారణమని మహాసభ వర్గాలవారు తెలియజేశారు.

ఈ మహాసభలో పాల్గొన్న దేశాలన్నింటిలోకి ఇండియా గణనీయమైన పాత్ర వహించిందని మహాసభ వర్గాలవారు పేర్కొన్నారు.

జెనీవా సభ ఫలితాలు

కామన్వెల్తు సమావేశంలో చర్చకు రాగలవట

న్యూఢిల్లీ, జూన్ 19 —అంతర్జాతీయ రాజకీయ పరిస్థ

దక్షిణమండలంలో బియ్యం రవాణా

నిషేధం విధించాలని కేంద్రాన్ని కోరగలమని శ్రీ బలరామరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 19—

ఢిల్లీలో త్వరలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో దక్షిణమండలంలో బియ్యం అంతర్ రాష్ట్ర రవాణాపై నిషేధం విధించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం వత్తిడి చేయగలదని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ బలరామరెడ్డి నేడిక్కడొక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బియ్యం, లేక రాన్యం రవాణాపై మొత్తంగా నిషేధం విధించినపక్షంలో రాష్ట్రంలో నిమిగులు బియ్యంలో "అరు లక్షల టన్నులు సేకరించి కేంద్ర అధీనంలో వుంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తన సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు.

దక్షిణమండలంలో రాన్యం లేక బియ్యం రవాణా స్వేచ్ఛగా జరుగుతున్నప్పుడు బియ్యం ధరలను అదుపులో పెట్టడం సాధ్యంకాదని ఆయన వివరించారు.

పంజాబ్ కొత్త నాయకుని ఎన్నిక సమస్య

కేంద్ర పార్లమెంటరీ బోర్డు చర్చవివరాలు

న్యూఢిల్లీ, జూన్ 19 — పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కొత్త నాయకుని విషయంలో కొత్త పార్లమెంటరీ బోర్డు చర్చలు సంభవించిన ముఖ్యాంశాన్ని నిన్ననే ప్రకటించాము. మిగత వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము. —(ఎపిటల్)

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మనయన్ ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నేడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో శ్రీ కైరాన్ వారసునిగా ఎన్నిక కావడానికి అవకాశం వున్న కొందరిని గురించి చర్చించినట్టు తెలిపారు. అంతే గాక వివరాలు తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ కైరాన్ వారసుని ఎన్నుకొనే సమస్యను పరిష్కరించడంలో జాప్యంవల్ల ప్రతిష్టంభన ఏర్పడినట్లా అని ప్రశ్నించగా "కాదని" శ్రీ మనయన్ సమాధానమిచ్చారు. మరొక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ దాస్ కమిషన్ నివేదిక నేటి సమావేశంలో చర్చకు రాలేదన్నారు.

పంజాబ్ సమస్యనుగురించి చర్చించడానికి ఇంకా పార్లమెంటరీ బోర్డు సమావేశం జరగలేదని, ఈ విషయమై ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులు త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటించగలరని ఆయన చెప్పారు.

పార్లమెంటరీ బోర్డు శేడిని నిర్ణయించే వరకు పార్టీ నాయకుని ఎన్నుకొనే నిమిత్తం పంజాబ్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం ఏర్పాటు కాదని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయించిందనికూడా ఆయన తెలిపారు.

పార్లమెంటరీ బోర్డు చేసిన ఈ నిర్ణయం వెంటనే శ్రీ కైరాన్‌కు అందజేయాలని కూడా నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి పదవికి తగిన వ్యక్తిని సూచించడంకాని లేక దాని పై ఎన్నిక జరపాలని సూచించడంకాని ఏదయినా ప్రధాన మంత్రి, కాంగ్రెసు అధ్యక్షుల నిర్ణయానికి వదిలివేయడం జరిగిందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుని అభ్యర్థనాన్ని పురస్కరించుకొని నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ ప్రతాపసింగ్ కైరాన్ నేటి మధ్యాహ్నం చండీఘర్ బయలుదేరి వెళ్లారు.

ఆయన చండీఘర్ వెళ్ళడానికి ముందు కేంద్ర నాయకులతో సమావేశాలు జరిపారు.

శ్రీ కైరాన్ ప్రధాని శాస్త్రి, శ్రీ కామరాజ్ శ్రీ నందాలతో సమావేశం జరపడమేకాకుండా సర్దార్ స్వర్ణసింగ్‌తో కూడా రెండుసార్లు సమావేశం జరిపారు.

పంజాబ్‌లోని మాజీ ప్రజాతంత్ర పార్టీ సభ్యులు శ్రీ గ్యాన్‌సింగ్ రరేవాలా, శ్రీ గుర్దయాల్‌సింగ్, థిలన్, శ్రీ మెహర్‌చంద్ అహూజా, శ్రీ కన్వర్‌లాల్‌శర్మ ప్రభృతులు నేడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సభ్యులను విడిగా కలుసుకొన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో మృతుల సంఖ్య

కరాచీ, జూన్ 19—పశ్చిమ పాకిస్తాన్‌లో గత ఆదివారంనాడు సంభవించిన తుపానులో మృతుల సంఖ్య 300కి పెరిగింది. యాత్రా గ్రామంలో సుమారు 60 మృతదేహాలు వెలికి తీయడంతో ఈ సంఖ్య పెరిగింది.

ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే ఈ తుపాను కారణంగా 213 మంది మరణించారు.

అధిక వర్షాలకు గురయిన నాలుగు గ్రామాలకు ఇంకా మిగిలిన ప్రాంతంతో సంబంధాలు ఏర్పడలేదని పశ్చిమ పాకిస్తాన్ కమ్యూనికేషన్‌ల మంత్రి మహమ్మద్‌ఖాన్ జనెజో నిన్న ఇక్కడ చెప్పారు.

విజయవాడ సంఘటనలు

ప్రధానికి తాను నివేదించగలనని శ్రీ కె. ఎల్. రావు ప్రకటన

హైదరాబాద్, జూన్ 18—కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖల స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడకు వచ్చి ముఖ్యమంత్రితో విజయవాడ పరిస్థితిని గురించి చర్చించిన తర్వాత న్యూఢిల్లీ వెళ్లారు.

డాక్టర్ రావు పత్రికల వారితో మాట్లాడుతూ, ఈ సంఘటనలు దుష్కార్యాల ఫలితాలేనని నష్టపడవుతున్న వన్నారు.

ఈ గృహ దహనాలన్నీ ఒకే విధంగా వున్నవని, ఒక వీరిలో చివరి ఇంటికి నిప్పు అంటించడం, గాలి ఎటు వీస్తే అటు ఇళ్ళు తగలబడడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

పైగా తగలబడిన గృహాలన్నీ కమ్యూనిస్టులు నివసించే ప్రాంతాలలోనివేనని ఆయన అన్నారు.

తాను ఈ సంఘటనలను గురించి ఢిల్లీలో ప్రధాని శ్రీ శాస్త్రికి, హోం మంత్రి శ్రీ నందాకు నివేదించగలనని ఆయన తెలిపారు.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్‌కూడా నేడు విజయవాడను సందర్శించి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 18— విజయవాడలో ఇటీవల సంభవించిన గృహ దహనాల దృష్ట్యా అత్యవసర తత్వతోవుండి, కొన్నిరాజకీయ వర్గాలలో వర్గాల కారణంగా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా చూడవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరినట్టు తెలుస్తున్నది.

261 మంది భారతీయులు రంగూన్ నుంచి కలకత్తా రాక

కలకత్తా, జూన్ 19— 261 మంది భారతీయులు రంగూన్ నుంచి నిన్న ఇక్కడకు వచ్చారు. వీరిలో మద్రాసుకు, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఎక్కువగా వున్నారు.

ఇండియా-పాకిస్తాన్ హోం మంత్రుల సమావేశం

లండన్‌లో లాల్‌బహదూర్, అయూబ్‌ల సమావేశానంతరం సంభవమట

ఢాకా, జూన్ 18—వచ్చే నెలలో లండన్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశం సమయంలో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ల మధ్య చర్చలు జరిగిన తర్వాత ఇండియా-పాకిస్తాన్‌ల హోం మంత్రుల సమావేశం తేదీ సమస్యను పరిశీలించడం జరుగుతుందని పాక్ హోం మంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

మైనారిటీల సమస్య పరిష్కారానికి జనాభా మార్పిడి ఒక్కటే మార్గమన్న ప్రతిపాదనను ఆయన తిరస్కరించారు. అల్పసంఖ్యాక వర్గాలవారు కూడా ఆ ప్రతిపాదనను అంగీకరించరని ఆయన అన్నారు.

జాతి విపక్ష అణచివేతకు చర్యలు

భద్రతా సంఘం తీర్మానం

న్యూయార్క్, జూన్ 18—జాతి విపక్షను అణచివేయడానికి సమితి ప్రణాళికలు ఇంకా ఏ విధమైన చర్యలు తీసుకొనవలసినది ఐక్యరాజ్యసమితికి సూచించడానికి నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానాన్ని భద్రతా సంఘం నేడు ఆమోదించింది

నార్వే, బొలీవియా ప్రతిపాదించిన ఈతీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన ఎనిమిది దేశాలలో బ్రిటన్, అమెరికాలు కలవు.

రష్యా, ఫ్రాన్స్, చెకోస్లావాకియాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

విద్యాధరపురంలో అగ్ని ప్రమాదం

మరికొన్ని వివరాలు

విజయవాడ, జూన్ 19-విద్యాధరపురంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదం అచ్చి తంగా దుర్భరంగా గోచరిస్తున్నది. ఎవరో అజ్ఞాతవ్యక్తి ఆ ఇంటిపై వస్తువును విసరడం అదు సంవత్సరాల వయస్సుగల మారిశెట్టి శ్రీనివాసరావు అనే బాలుడు ఆ సమయంలో ఇంటి అవరణలో వుండడంవల్ల చూశాడు. వెంటనే "అమ్మా ఏదో పడిరాలే" అని కేక వేశాడు. ఈ కేక విన్న దుండగులు ఆ కుర్రవాని నోరు మూసి పారిపోయారని అక్కడ విచారించగా చెబుతున్నారు.

ప్రజలంతా అపూర్వ అప్రమత్తతతో వుండడంవల్ల, సకాలంలో అగ్నిమాపకదళం వారు రావడంవల్ల, పెద్దగా గాలి లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం నివారించబడినదని అక్కడివారు చెబుతున్నారు.

ఈ సందర్భంలో ఇద్దరిని అనుమానాస్పద పరిస్థితిలో నడవడుతుండగా ప్రజలు పట్టుకొన్నారు. ఒక అనుమానితుడు అగ్నిప్రమాదం సంభవించిన కొన్ని క్షణాల పిదప తాచీగా రోడ్డుపై నడచి వెళ్ళడం శ్రీమతి తెల్లా అంకిమ్మ అనే 30 సంవత్సరాల స్త్రీ చూసింది. అనుమానంగా వున్న వ్యక్తి కొంత దూరం ముందుకు వెళ్ళి, తిరిగి అదే దారిని రావడం, ఆ సమయంలో దుండగీడు ఇటు వెళ్ళాడని కొందరు నడుగెత్తుకుంటూ రావడంతో తమ అతనిని నిలవేసి పోలీసులకు అప్పగించినట్టు తెలిపింది.

అనుమానంగా వున్న వ్యక్తి, మరొకరు కలసి అక్కడ వుంటున్న స్నేహితునికోసం వచ్చామని, ఆ స్నేహితుని చిరునామా పూర్తిగా తెలియదని, తనతో వచ్చిన మరొక వ్యక్తి ఎటుపోయింది చూడలేదని చెప్పాడట. అతనికి తెలుగు రాదని, అరవంలో చెప్పాడని అంటున్నాడు. స్థానిక హోటల్‌లో పనిచేస్తున్నానని అన్నాడట. దానితో ప్రజల అనుమానం మరింతగా పెరిగింది. అతనిని పోలీసులకు అప్పగించారు. అనుమానాస్పద పరిస్థితిలో మరొకరిని కూడా ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

విద్యాధరపురంలో అగ్ని ప్రమాదానికి గురి అయిన ఇళ్ళు, మొన్న మహంతీపురంలో తొలుత నిప్పు అంటుకొన్న ఇళ్ళు కూడ పట్టిక్ పాయింట్ ప్రక్కనే వుండడం గమనార్హం. దుండగులు పాయింట్ దొడ్డిలో వుంటి అదనుచూసుకొని కిరాతక కృత్యానికి ఒడిగడుతున్నారేమో ననే అనుమానం ప్రజలలో వుంది.

పట్టణంలో మరొక సంఘటన

రాత్రి 9.15 గంటలకు లబ్బీపేట చివర శ్రీ ముట్టి రామకృష్ణారావుగారి 12 ఎకరాల తోటలో కొబ్బరి ఆకుల కుప్పకు నిప్పు అంటుకొన్నది. ఇదికూడ దుర్భర్య అని భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి సంచరిస్తున్నట్టు నిన్ననే వినగట్టారు. కాని అతనిని పట్టుకోలేకపోయారు. ప్రమాదం వార్త తెలియడంతోనే అగ్నిమాపక దళం వారు వచ్చి నిప్పును ఆర్పివేశారు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహం (నాలుగవ టౌన్), హోంగార్డ్స్ లబ్బీపేటలోని పోలీసు బృందం ప్రమాద స్థలానికి వెంటనే వచ్చారు

ఈ పై సంఘటనలతో తిరిగి పట్టణంలో భీతావహ వాతావరణం అలముకొన్నది.



అగ్రశ్రేణి ప్రాంతంలోగల సైనికుల సందేశమాన్నిగురించి విచారిస్తున్న ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి (శ్రీ శాస్త్రి ప్రధాని కాకపూర్వం తీసిన ఫొటో)

ఈ నెల 27 వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక

హైదరాబాద్‌లో శ్రీ సంజీవరెడ్డిగారి చర్చల అనంతరం తుది నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 18—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక మొదట్లో అనుకున్న ప్రకారం ఈ నెల 27 వ తేదీనే జరపాలని నేడిక్కడ నిర్ణయించారు.

కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడకు రాగానే మాట్లాడుతూన్యూఢిల్లీలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటైన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక వచ్చే నెలకు వాయిదా పడినట్టు తెలిపారు. కాని జూన్ 27 వ తేదీ అయితే శాసన సభ్యులకు వీలుగా వుంటుందన్న భావంతో తిరిగి ఈ నిర్ణయం జరిగింది.

ఆ రోజున శ్రీ సంజీవరెడ్డి ప్రత్యేకంగా విమానంలో హైదరాబాద్ రాగలరు.

శ్రీమతి లక్ష్మీమీనన్ కొలంబో రాక

కొలంబో, జూన్ 18— సింహళంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిక్కడకు వచ్చారు.

కొలంబోలో కొంతసేపు ఉన్న తర్వాత ఆమె కాండీ బయలుదేరి వెళ్లారు.

జూన్ 20వ తేదీన శ్రీమతి లక్ష్మీమీనన్ కొలంబో తిరిగివచ్చి, 22వ తేదీవరకు సింహళ ప్రధాని అతిథిగా ఇక్కడ వుంటారు.

శ్రీమతి లక్ష్మీమీనన్ కొలంబోలోవున్న సమయంలో సింహళంలోవున్న భారతీయుల సమస్యలను గురించి శ్రీమతి సిరిమావోతో చర్చించగలరని భావించబడుతున్నది.

పాతూరులో అగ్ని ప్రమాదం

నాలుగు గడ్డివాముల దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జూన్ 19—గుండుగొలను సమీపంలోని పాతూరులో నేటి ఉదయం అయిదు గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. నాలుగు పెద్ద గడ్డివాములు దగ్ధమయినవి. నష్టం రెండువేల రూపాయల వరకు వుంటుందని అంచనా.

ఈ ప్రమాదవార్త అందగానే ఏలూరు అగ్నిమాపక దళంవారు శ్రీ ప్రెడరిక్ నాయకత్వాన వెళ్లి మంటలు ఆర్పివేశారు. మంటలను అదుపులో పెట్టడానికి నాలుగు గంటలు పట్టింది. ఆ ప్రక్కనే పూరిండ్లు కూడా వున్నందున ప్రజలు భీతి చెందారు. అయితే గాలి లేనందున, సకాలంలో అగ్నిమాపకదళం వచ్చినందున పెద్ద ప్రమాదం సంభవించి బడినట్టు భావిస్తున్నారు.

ఏలూరులో తూర్పు వీధిలోని కోనేరువద్ద నిన్న రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి ఒక పూరిల్లు దగ్ధమయినది. అగ్నిమాపక దళంవారు వెంటనే వెళ్లి మంటలను ఆర్పివేశారు.

ఇంట్లు తగలబెడతామని ఇక్కడ గోడలమీద వ్రాయబడినవి. దానితో ప్రజలు భయభ్రాంతులకు గురిఅయినారు. పోలీస్ వారు కొన్ని పేటలలో గట్టిగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తు చాలదని ఇంకా విస్తృతం చేయాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ కూడా భస్మాసురులు ప్రవేశించారని ప్రజానీకం కలత చెందుతున్నారు.

ఇక్కడకు సమీపంలోని శనివారపుపేట, రెండులూరు మొదలయిన గ్రామాలలో కూడా ప్రజలు అగ్ని ప్రమాదాలు సంభవించగలవని భయాందోళనలు చెందుతున్నట్టు తెలుస్తున్నది.

పామర్రులో దుండగుల దుశ్చర్యలు

ఒకరిని తీవ్రంగా కొట్టి గాయపరచిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, జూన్ 18— పామర్రు ప్రాంతంలో దుండగుల చర్యలు ఉధృతంగా వున్నవి. నిన్న రాత్రి పామర్రుకు రెండు మైళ్ళ దూరంలో గల పెదముద్దాలి వద్ద జడువరపు జయరాజ్ అనే వ్యక్తి పొలం పనిచేసుకొని ఏకటపడిన తర్వాత ఇంటికి వస్తున్న సమయంలో అయిదుగురు దుండగులు అతనిపైబడి కొట్టి తీవ్రంగా గాయపరచి, "మీపూరు భస్మీపటలం చేస్తామ"ని కూడా హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఆ వ్యక్తిని అనుపత్రిలో చేర్చారు. అతడు ప్రమాదస్థితిలో వున్నాడు.

బల్లిపర్రులో కూడా మరొకవ్యక్తిపై దుండగులు దాడిచేసినట్టు, కాని అదృష్టవశాత్తు అతడు తప్పించుకొన్నట్టు తెలుస్తున్నది.

అగ్ని ప్రమాదం

నేటి మధ్యాహ్నం పామర్రులోని 11 వ వార్డులో ఒక పూరిపాకకు నిప్పు అంటుకొన్నది. కాని వెంటనే ఆర్పివేశారు.

పామర్రులోని గాంధినగర్‌లో కూడా ఒక గడ్డివాముకు నిప్పు అంటుకొన్నది. వెంటనే నుంటలు ఆర్పివేశారు.

ఎవరో ఆవేషంలోవచ్చి ఈ గడ్డివాములకు నిప్పు అంటించినట్టు చెపుతున్నారు.

ఈ సంఘటనలతో గ్రామస్థులు భయాందోళనలై చాల మంది తాటాకు కప్పులను తీసివేసి సురక్షిత ప్రదేశాలకు వెళుతున్నారు. రాత్రి 12 గంటలకు పామర్రు తగులబడతామని ఒక గోడమీద వ్రాసి వుండడంతో ప్రజలు మరీ భయభ్రాంతు లౌతున్నారు. ఇక్కడ సినిమా హాలులో రాత్రి ఆటలు ఆపివేశారు.

పామర్రు ప్రాంతంలో భస్మాసురులు తిరుగుతున్నట్టు భావిస్తున్నారు. పోలీసు బందోబస్తు పెంచవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఇంతవరకు పది మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

తోట్లవల్లూరులో అగ్ని ప్రమాదం

విజయవాడ, జూన్ 18—తోట్లవల్లూరులో అగ్నిప్రమాదం సంభవించినట్టు నేటి రాత్రి 11.20 ప్రాంతంలో ఇక్కడకు వార్త చేరింది. వివరాలు ఇంకా తెలియలేదు. విజయవాడ నుంచి అగ్నిమాపకదళంవారు ఇంజన్‌లు పంపారు.

రాష్ట్రంలో కొత్తగా మూడు కంపెనీలు నమోదు

హైదరాబాద్, జూన్ 19—1964 మే నెలలో మొత్తం 6,50,000 రూపాయల ఆమోదింపబడిన పెట్టుబడితో మూడు ప్రయివేట్ కంపెనీలు నమోదయినవి.

శ్రీ కృపా కంపెనీ లిమిటెడ్ అనే కంపెనీ రద్దయినది. ఒక ప్రయివేట్ కంపెనీలిక్విడేటర్‌కు చేశారు.

ఆహార ధాన్యాలపై ప్రభుత్వం వాణిజ్యం

తానింకా ఎటువంటి అభిప్రాయానికి రాలేదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18— ఆహార ధాన్యాలపై ప్రభుత్వ వాణిజ్యాన్ని గురించి తానింకా ఎటువంటి అభిప్రాయానికి రాలేదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రతించే వరకు తాను ఏ విధమైన అభిప్రాయానికి రాలేనని, దీని కోసం 24 వ తేదీన ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటయిందని తెలిపారు.

నిన్న తనను కలుసుకొన్న కమ్యూనిస్టు ఎం. పి. లతో మాట్లాడుతూ ఆహార ధాన్యాలపై ప్రభుత్వ వాణిజ్యాన్ని గురించి కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా వ్యాఖ్యానించారు.

అమలాపురం పంచాయతీ సమితి

అధ్యక్షుడుగా శ్రీ దొమ్మేటి సాహెట్ నాయుడు ఎన్నిక

అంబాజీపేట, జూన్ 19 — అమలాపురం పంచాయతీ సమితి అధ్యక్షపదవికి నేడు జరిగిన తీవ్రమైన పోటీలో సమితి అధ్యక్షుడుగా శ్రీ దొమ్మేటి సాహెట్ నాయుడు ఎన్నికైనారు. శ్రీసాహెట్‌నాయుడు బోడసకుర్రు పంచాయతీ అధ్యక్షులు. వీరికి 34 వోట్లురాగా, ఈ యన తో పోటీ చేసిన శ్రీ పిరంగి సుబ్బారావుకు 23 వోట్లు వచ్చినవి.

సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ దంతులూరి వరాహ వెంకట లక్ష్మీనరసింహరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కో అప్షన్ సభ్యులుగా శ్రీమతి దంగేటి నారాయణమ్మ, శ్రీమతి కనిని మంగమ్మ, శ్రీ గోనంగి పుల్లయ్య, శ్రీ పునిపె వెంకన్న, శ్రీ గంటి రామగోపాల్, శ్రీ గుత్తుల శ్రీరాములు ఎన్నుకొనబడ్డారు.

అమలాపురం సబ్ కలెక్టర్ శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు ఈ ఎన్నికలు నిర్వహించారు.

సమితి అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ దొమ్మేటి సాహెట్ నాయుడును అభినందిస్తూ వి. గంగిసెట్టి (ఎం.ఎల్.ఎ), శ్రీ కుడుపూడి సూర్యనారాయణ(ఎం.ఎల్.ఎ), శ్రీ జి. పి. సి. రాజుగారు, శ్రీ కుక్కుటేశ్వరరావు ప్రసంగించారు.

హిమాలయ పర్వతారోహణ సంస్థ

డార్జిలింగ్, జూన్ 19—హిమాలయ పర్వతారోహణ సంస్థకు అధ్యక్షులుగా వుండడానికి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అంగీకరించారని సంస్థ కార్యదర్శి శ్రీ హెచ్. సి. శరణ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

"కృతనిశ్చయంతోను, సమైక్యంతోను అభివృద్ధి కృషిని కొనసాగించాలి"

—శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 18—

నెహ్రూ నిర్యాణానంతరం ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడంలో నాయకులు, ప్రజలు చూపిన సమైక్యం అదే విధంగా కొనసాగితే మన దేశాన్ని ముందుకు తీసుకుపోగల మనదానికి సందేహం వుండబోదని కేంద్ర ఉక్కు, గనుల శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ వివరించారు.

శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం హైదరాబాద్ మేయర్ శ్రీ బనారసీలాల్ గుప్తా నేటి సాయంత్రం విందు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ నెహ్రూ స్థానంలో కొత్త నాయకుని ఎన్నిక సందర్భంలో కాంగ్రెస్ వాదులు చూపిన త్యాగనిరతి ప్రశంసనీయమని ఇది కలకాలం సాగితే తప్పక మనం అభివృద్ధి పథంలో పురోగమింపగలమని అన్నారు.

ఇంతవరకు జరిగినదానికంటె ఇకముందు జరగవలసినది చాలా వున్నదని ఆయన చెబుతూ ఈ కర్తవ్య నిర్వహణకు మనకు కృత నిశ్చయం, సమైక్యం ప్రధాన మన్నారు.

ఈ క్లిష్టపరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ కూడా అసమానమైన సమైక్యాన్ని ప్రదర్శించినదని ఆయన తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నప్పటినుంచి రాష్ట్రంలో సమైక్యం వుందన్నారు.

ప్రతిపక్షాలుకూడా ప్రజల సమస్యలు వచ్చినప్పుడు పార్టీ విభేదాలు విస్మరించి వ్యవహరిస్తున్నవన్నారు.

అప్పుడప్పుడు చెదరుగా ఏవయినా దౌర్జన్యకరమైన సంఘటనలు జరిగినా మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగా వున్నదని ఆయన చెప్పారు.

ఇందుకు ప్రజలను అభినందించవలసి వున్నదన్నారు.

మొదట్లో మేయర్ శ్రీ బనారసీలాల్ గుప్తా శ్రీ సంజీవరెడ్డి సేవలను ప్రశంసించారు.

కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రిగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఆయన తోడ్పడగలరన్న ఆశాభావాన్ని గుప్తా వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీ శాస్త్రి ఇప్పటి నివాస గృహంనుంచి మారబోరని అభిజ్ఞుల వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 18 — ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి తాను ప్రస్తుతం వున్న అధికార నివాసాన్ని మార్చుకొనే ఉద్దేశం లేదని ప్రధాని సెక్రటేరియెట్‌కు సన్నిహిత వర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు.

అవినీతి నిర్మూలనకు తీవ్ర చర్యలు

తీసుకోవాలని రాజమండ్రి సభలో ప్రముఖుల విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 18— సమాజంలోని వివిధ రంగాలలో ప్రేళ్ళు పాతుకుపోయిన అవినీతిని, లంచగొండితనాన్ని సమూలంగా త్రుంచి వేయడానికి సమాజమంతా సమైక్యతతో సమాయత్తం కావాలని ఈ నెల 14 వ తేదీన స్థానిక విక్రమ హాలులో జరిగిన గోష్ఠిలో పలువురు ప్రముఖులు ఉద్బోధించారు.

స్థానిక సాంస్కృతిక సంస్థ "వివేకవర్ధిని పరిషత్"చే "అవినీతి-దాని నిర్మూలన" అను విషయంపై ఏర్పాటు చేయబడిన గోష్ఠికి శాసన మండలి సభ్యులు డాక్టర్ తోలేటి కనకరాజు అధ్యక్షత వహిస్తూ ప్రతి వ్యక్తి గౌరవప్రదమైన, ఆదర్శవంతమైన జీవితం గడపడానికి దీక్ష వహించాలని, ప్రతి వ్యక్తికి ఆత్మపరీక్ష అవసరమని ఉద్ఘాటించారు. ప్రారంభంలో పరిషత్ కార్యదర్శి సభ్యులు శ్రీ వి. సూర్యనారాయణమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ దేశంలో అన్ని అనర్థాలకు కారణం వ్యక్తిలో జాతీయశీలం లోపించడమేనని, దానిని పునరుద్దరించడానికి ప్రజలు, ప్రభుత్వం కృషిచేయాలన్నారు.

శ్రీ వద్దూరి శివరామకృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో ఎప్పుడు అవినీతివుంటూందని, దాని తాళం మాత్రం పెరగలేదంటూ, దాని నిర్మూలనలో "అవినీతి నిరోధక [illegible] ప్రముఖ పాత్ర వహించాలన్నారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు [illegible] దేశంలోని [illegible] అవినీతి [illegible] వల్లనే రూపుమాప సాధ్యమని, అవినీతి నిర్మూలనే జీవిత [illegible] పవిత్రమార్గంలో నడిచేలట్టు [illegible] కొనడం ఎంతైనా ముఖ్యమని ఆయన వివరించారు.

శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ లంచగొండితనం, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వ స్థాయిలో తీవ్ర ప్రయత్నాలు జరగాలని కోరారు.

శ్రీ జి. ఎస్. కృష్ణ ప్రసంగిస్తూ, ఆర్థిక, సాంఘిక రంగాలలో దిగజారిన దేశాలలో నైతిక స్థాయి పతనమవడం, అవినీతి, లంచగొండితనం పెరగడం సహజమని, వానిని నిర్మూలించుటకు ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకొంటూ ప్రజలందరూ సమాయత్తం కావాలన్నారు.

శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి అవినీతి, లంచగొండితనం నిత్య జీవితంలో అంతర్భాగంగా తయారయినవని ప్రజలందరు ఏకోన్ముఖులై ధైర్యంగా దానిని ఎదుర్కొనాలని, నిజమయిన ప్రజాస్వామ్యం వర్ధిల్లినపుడు వీటికి తావుండబోదని అన్నారు.

ఈ గోష్ఠిలో శ్రీయుతులు మన్యం సూర్యనారాయణ, చల్లా రాధాకృష్ణమూర్తి, ఘట్టమేనూ సూర్యనారాయణ, సి. కృష్ణమాచారి, శ్రీకాకుళపు సత్యానందం, సి. బి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆర్. బి. పెండ్యాల కూడా పాల్గొన్నారు. పరిషత్ కార్యదర్శి శ్రీ మండవిల్లి వెంకట కృష్ణారావు వందనసమర్పణతో సభ ముగిసింది.

వేటపాలెంలో కళాకారులకు సన్మానం

వేటపాలెం, జూన్ 19—స్థానిక లలిత కళా సమితివారు శ్రీ గొల్లపూడి తాతాకృష్ణయ్య శ్రేష్ఠి అధ్యక్షతన శ్రీ బుర్రాం సుబ్రహ్మణ్యశాస్త్రికి, శ్రీ పృథ్వి వేంకటేశ్వరరావుకు సన్మానం చేశారు.

నిధి సేకరణ నిమిత్తం "సతీసక్కుబాయి" నాటకం ప్రదర్శించారు.

నటకులు పాత్రధారి శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి హావ, భావ, సంభాషణాచాతుర్యం, గానమాధుర్యం, బాగున్నవి.

నాటక మధ్యమున, సమితి అధ్యక్షులు శ్రీ నాసిక మల్లికార్జునరావు కళా కారులను ప్రేక్షకులకు పరిచయం చేశారు. శ్రీ నందుల శేషగిరిశర్మ ఆశీస్సులతో కళాకారు లిద్దరికి సన్మాన పత్రాలు సమర్పించార

పంచాయతీ ఎన్నికలు:

కాంగ్రెసు పక్షానికి అఖండ విజయం

విజయవాడ, జూన్ 19 — ఆంధ్ర మాస్కో అని పేరుగాంచిన కాటూరు పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు ఘన విజయం సాధించింది. మొత్తం 13 సీట్లలో 9 కాంగ్రెసుకు, నాలుగు కమ్యూనిస్టులకు లభించినవి.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెల్లంకి శ్రీనివాసగోపాలరావు అధ్యక్షులుగాను, శ్రీ దువ్వపూడి దేవసహాయం ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు. హరిజన వాడకు సంబంధించిన మొత్తం అయిదు సీట్లు కాంగ్రెసుకే లభించినవి.

1938 నుంచి ఈ పంచాయతీ కమ్యూనిస్టుల పాలనలో వున్నది.

మోత్కూరు సమితి

రామన్నపేట తాలూకా మోత్కూరు పంచాయతీ సమితిలో మొత్తం 46 పంచాయతీలలో కాంగ్రెసు 36 గెలుచుకొన్నది. వీటిలో 10 పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెసుకు లభించినవి.

ప్రస్తుతాధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమ రెడ్డిగారే తిరిగి అధ్యక్షులుగా పుంచాలని వత్తిళ్లు కోరుతున్నట్లు తెలుస్తున్నది.

కనిగిరి

కనిగిరి పంచాయతీకి శ్రీ వి. వి. కొండయ్య అధ్యక్షులుగాను, షేక్ అనీఫ్ సాహెబ్ ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

చింతలూరు

తూర్పు గోదావరి జిల్లా చింతలూరు గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినవి. శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణ మూర్తి అధ్యక్షులుగాను, శ్రీమతి నామాల సత్యవతి ఉపాధ్యక్షురాలుగాను ఎన్నికైనారు.

అమ్మనబోలు సమితి

తెనాలి తాలూకా అమ్మనబోలు సమితిలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ దిగువవారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

పెరవలి శ్రీ దొన్నకూటి ఆదినారాయణ, అమ్మనబోలు శ్రీ రాపర్ల వీరరాఘవయ్య, దావలి శ్రీ దోడపాటి నాంచారయ్య, పెరవలిపాలెం: శ్రీ జవ్వాజి అమ్మయ్య, పెదపూడి: శ్రీ తుమ్మల రామచంద్రరావు, మూలూరు: శ్రీ రావి సాంబశివరావు, పేమూరు శ్రీ సజ్జా వీరరాఘవయ్య, పెనుమర్రు: శ్రీ మన్నె మల్లికార్జునుడు, చినపులివర్రు: శ్రీ మందలపు కోటేశ్వర రావు, తూర్పుపాలెం: శ్రీ [illegible] పాలెం: శ్రీ దొడ్డవరపు బంగారయ్య, బలిజేపల్లి: శ్రీ దొడ్డవరపు [illegible] రావు, అబ్బనగూడవల్లి: శ్రీ దొండల [illegible], తుడుమెళ్ళ: శ్రీ వై. ఇంద్ర [illegible] గోవాడ: శ్రీ పాశబోయిన పెద [illegible] ఇంటూరు: శ్రీ దాసులూరి [illegible] రామయ్య, ప్యావర్రు: శ్రీ గడ్డిపాటి వెంకట రత్నయ్య.

యలవర్రు: శ్రీ గుర్తికొండ వి వే కానందం, పాంచాలవరం: శ్రీ లాంగిగంయ్య దొడ్డలూరుపాడు: శ్రీ వంకమామిడి మారుతి, కొండముది: శ్రీ కొండముది హనుమంతరావు, ఆలపాడు: శ్రీ తన్నీరు చళ్ళపిళ్ళరావు, దోరపాడు: శ్రీ యడ్లవల్లి ఉమామహేశ్వరరావు, వంపాడు: శ్రీ మారెపాటి సుబ్బారావు, ఆలూరు: శ్రీ కోట పెదవెంకటేశ్వర్లు, మోదుకూరు: శ్రీ మొవ్వా వీరారెడ్డి, మందూరు: శ్రీ గాదె వెంకటరెడ్డి, మోపర్రు: శ్రీ పాలడుగు కుచేలరావు, చక్రాయపాలెం: శ్రీ అమ్మిశెట్టి శ్రీనివాసరావు, చదలవాడ: శ్రీ గరికపాటి చలమయ్య, కుచ్చళ్ళపాడు: శ్రీ గాజుల రామయ్య, వెల్లబాడు: శ్రీ పెల్లపాటి మోషే, వరహాపురం: శ్రీ కన్నెగంటి కోటేశ్వరరావు, దోసపాడు: శ్రీ సూర్యదేవర నరసయ్య, చెముడుపాడు: శ్రీ తుడా వెంకటరెడ్డి, గాజుల్లంక: శ్రీ బలిరెడ్డి నారాయణరావు, పెదలంక: శ్రీ తుమ్మలూరు నాంచారయ్య, దావులూరు: శ్రీ మాలెంపాటి వెంకటేశ్వర్లు, కోడితాడివర్రు: శ్రీ రెడ్డి వెంకటేశ్వర్లు.

పల్లపట్ల సమితి

పల్లపట్ల పంచాయతీ సమితి ప్రాంతం ఆయా గ్రామ పంచాయతీలకు ఈ క్రింద వారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు:

పల్లపట్ల: శ్రీ కారంగుల శ్రీనివాసరావు, బొర్రాబాలిపాలెం: శ్రీ కేసరి రాఘవయ్య, పూడివాడ: శ్రీ గొడుగు సుబ్బారావు, అలవర్రు: షేక్ మదార్, పెదపల్లి: శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వర్లు, ఏలేటిపాలెం: శ్రీ చెట్టుపల్లి వీరరాఘవయ్య, ప్రత్యం: శ్రీ వంగల రాధాకృష్ణమూర్తి, కూచినపూడి: శ్రీ పనకా కోటయ్య, సజ్జవారిపాలెం: శ్రీ బొప్పన వెంకట కృష్ణయ్య.

ఈదుపల్లి: శ్రీ తుమ్మల లక్ష్మయ్య, చిరివూడి: శ్రీ అల్లూరి వెంకట్రాజు, నగరం: శ్రీ ఉప్పాల లింగేశ్వరరావు, పెదమల్లవూడి: మహమ్మదు గౌసు, ముత్తుపల్లి: శ్రీ మడకా వెంకటేశ్వర్లు, ఆముదాలపల్లి: శ్రీ పెదరాబోయిన వెంకయ్య, మంత్రిపాలెం: శ్రీ వసంతం సాంబశివరావు, గుడివుహాలెం: శ్రీ గాదె కృష్ణమూర్తి కర్రిపాలెం: శ్రీ గల్లు వెంకట్రామయ్య, అడివులదీవి: శ్రీ యల్లా ప్రగడ వెంకటరమణరావు, దిండి: శ్రీ చన్నుశ్రీమన్నారాయణ, విశాంపట్నం: శ్రీ మర్రి సుబ్బారావు, కనగాల: మహమ్మద్ హనీఫ్, ఆర్యవారిపాలెం: వై. సాంబశివరావు.

నూజివర్లి: శ్రీ పంటా నాగయ్య, కదింనల్లి: శ్రీ గొ. వెంకటసుబ్బారావు, పొన్నవల్లి: శ్రీ డి. రాయలుపెద్ది, రాజులు: శ్రీ డి. నాగయ్య, ఆరేవర్లి: శ్రీ పి. తాతయ్య అడుంచుక: శ్రీ టి. రాఘవయ్య, చెర్కువర్లి: శ్రీ కె. నరసింహారావు, బళ్ళవర్లి: శ్రీ కె. రాఘవయ్య, బలుసులపాలెం: షేక్ అబ్దుల్ ముసాఫ్, రాంభొట్లపాలెం: శ్రీ కె. ముత్యాలరెడ్డి.

పొన్నూరు బ్లాకు

పొన్నూరు బ్లాకులో ఆయా గ్రామ పంచాయతీలకు యీ దిగువ పేర్కొనబడినవారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అప్పాపురం: కొల్లా శివరామకృష్ణయ్య, ఆరమండు: మడా నర్యనారాయణ, ఇటుకంపాడు: షేక్ కట్లూడు అవులీ సాహెబ్, కర్లపాలెం: ఏపూరి ఈశ్వర నంగమేశ్వరావు, కనుకుర్రు: మిక్కిలి పెదవీరయ్య, కాకుమాను: వల్లభోతు రత్తయ్య, కొండపాటూరు: రామినేని వెంకట్రావు, కొల్లిమర్ల గూడవల్లి రామయ్య: కోతివానిపాలెం: కన్నెగంటి వెంకట సుబ్బారావు, గోళ్ళమూడిపాడు: రామినేని వెంకయ్య చౌదరి, గరికపాడు: ఆలపాటి రాఘవయ్య, చింతలపూడి: వల్లభనేని సీతారామాంజనేయులు, చిల్లింగాయపాలెం: సుబ్బా రావు చంద్రయ్య, ఇడవల్లి: ఉప్రద్రప్ప వెంకయ్య, జూపూడి: రంశెట్టి కోటేశ్వరరావు, తొట్టింపూడి: చిర్రా వెంకటరెడ్డి, తెలగాయపాలెం: బండ్లసోమయ్య, దండమూడి: ఉయ్యూరు సుబ్బారెడ్డి. దొప్పలపూడి: దొప్పలపూడి వెంకట కృష్ణయ్య, నందమూరు: తాడేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, నందూరుపేరాలు ఇటికంపాడు: తాళ్ళూరి రామకోటయ్య, సమిడివారిపాలెం; సమిడి గోపాలకృష్ణమూర్తి, పాంద్రపాడు: దేవిరెడ్డి వెంకటేశ్వర్లు, పెదపాలెం: దోరపాటి పెద లక్ష్మయ్య, పునులూరు: నాగంగ్ల సుబ్బారావు, ఫల్లకానుడివారిపాలెం; కాంగ్రు సుబ్బారావు, బ్రాహ్మణకోడూరు: సుబ్బాళ రామమోహన్ రావు, రోడిపాలెం; చెన్నుపాటి రామకోటయ్య, మన్నవ: కొలిగిన అమ్మలయ్య, సూరిళ్ళవల్లి: సూదా నీతావరలక్ష్మమ్మ, సూచవరం: అవుల వెంకటేశ్వర్లు, ములకుదురు; తుమ్మల శేషయ్య, మునిపల్లె: దొప్పలపూడి రాధాకృష్ణమూర్తి, రేటూరు: దొప్పలపూడి రంగారావు, మద్దిముక్కల: వజ్రాణం వెంకటేశ్వర్లు, వల్లభరావు పాలెం: లేజండ్ల బావయ్య, వల్లూరు: వనుకూరి వెంకట సుబ్బారెడ్డి, వెల్లటూరు: గదినిశెట్టి వీరశేఖరరావు, వర్చల తాడివర్రు: దానరి వెంకట సుబ్బయ్య.

కొత్తపాలెం. ఉప్పరపాలెం గ్రామ పంచాయతీలకు కోర్టు ఉత్తరవుపై ఎన్నికలు నిలిపివేశారు. పొన్నూరు. నిడుబ్రోలు పంచాయతీలను కలిపి పొన్నూరు మునిసిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించుటచే ఈ రెండు పంచాయతీల ఎన్నికలు కూడా నిలిపి వేశారు.



గూడూరులో సంస్కృతి సమ్మేళనం ఆధ్యాన్న జరిగిన నాటక పోటీలలో "రాడీ మల్లన్న" నాటిక ప్రదర్శించి ద్వితీయ బహుమతి, ఉత్తమ రంగాలంకరణకు బహుమతి పొందిన నెల్లూరు యంగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు

భద్రాచలంలో శ్రీరామాలయం పునరుద్ధరణ

దర్యాప్తు చేయించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 19—భద్రాచలం శ్రీరామాలయాన్ని దేవాలయ పునరుద్ధరణ సంప్రదాయ పరిగణింపబడుతున్న సందర్భంలో రాలుగజేసుకొని, దర్యాప్తు చేయించవలసిందిగా పండిత, శాసనసభ్యుని బి. టి. వి. రామానుజస్వామి రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామానుజస్వామి తన విజ్ఞప్తి ప్రతులను గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు, దేశంలోని మేధావులకు పంపారు. మూసివేయబడిన ఏడ్చిక్రితం భక్తరామదాసుచే నిర్మింపబడిన ఈ పవిత్రాలయం పరిగణింపకుండా ప్రతిపాదించడానికై శ్రీ రామానుజస్వామి ప్రముఖులందరికీ విజ్ఞప్తి ప్రతులను పంపారు.

"భారతరత్న పండిత జవహర్"

చాచా నెహ్రూకు అంధ్ర బాలల శ్రద్ధాంజలి

కాకినాడ, జూన్ 19— స్థానిక జగన్నాయకపురంలోని ఎం. ఎస్. ఎస్. సి. మల్లీ వర్సస్‌స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశం జరిపి ప్రియతమ నాయకుడు శ్రీ నెహ్రూ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ జవహర్ అశ్రుబాంతికి ప్రార్థన చేశారు.

ఉమ్మడి

ఉమ్మడి పత్రిక సంఘం భవనంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం విభాగం సహకారంతో పదిమంది రచయితలు, కళాకారులు పండిత నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించారు.

ఇటీవల కిరుగంతులైన ప్రముఖ బాలచేదరులు శ్రీ వల్లంపల్ల చినసీతారామస్వామి, దేశ దాండవి శ్రీమతి దుస్సూరి సుబ్బమ్మ, సంఘ యావజ్జీవ సభ్యులు శ్రీ అలపాటి సూర్యనారాయణగార్ల మరణాలకు సంతాపం వెలిబుచ్చారు.

గత సమావేశ వృత్తాంతం, తీర్మానాలపై తీసుకొన్న చర్యలను కార్యదర్శి నివేదించారు. స్వర్ణోత్సవాల నిర్వహణకు వీలైనంత త్వరలో ప్రాంతీయ కమిటీల నేర్పాటు చేయడానికి, మొదట తిరుపతిలో కార్యక్రమమును నిర్వహించడానికి తీర్మానించారు.

భవనం విజయవాడ కార్యాలయంలో సభ్యులకు లుగానూ, తెలుగు పైపిన్నుగాను నియమింపబడిన శ్రీ బుద్ధవరపు సీతారామాంజనేయులు, శ్రీమతి వీరమాదనేని అనసూయగార్ల నియామకమును ధృవపరిచారు. గ్రంథాలయ సర్టిఫికెట్టుకోర్సు నిర్వహణ విషయంలో ఉపసంఘం వారు తయారు జేసిన నివేదికను బైలాస్ డిపార్టుమెంట్ ప్రతినిధితో కలిసి పరిశీలించి తుదినిర్ణయం చేయుటకు తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

స్వర్ణోత్సవ నిర్వహణకు త్వరలో ప్రాంతీయ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం

విజయవాడ, జూన్ 19— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యనిర్వహణ సమితి సమావేశం 12 వ తేదీన హైదరాబాద్‌లో జరిగినది. సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు.

ముందుగా భారత జాతికి తన జీవితాన్ని అంకితం జేసిన మన నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అకాల మరణానికి గావడమైన సంతాపం వెలిబుచ్చుతూ శ్రద్ధాంజలి సమర్పించారు.

ఇటీవల కిరుగంతులైన ప్రముఖ బాలచేదరులు శ్రీ వల్లంపల్ల చినసీతారామస్వామి, దేశ దాండవి శ్రీమతి దుస్సూరి సుబ్బమ్మ, సంఘ యావజ్జీవ సభ్యులు శ్రీ అలపాటి సూర్యనారాయణగార్ల మరణాలకు సంతాపం వెలిబుచ్చారు.

గత సమావేశ వృత్తాంతం, తీర్మానాలపై తీసుకొన్న చర్యలను కార్యదర్శి నివేదించారు. స్వర్ణోత్సవాల నిర్వహణకు వీలైనంత త్వరలో ప్రాంతీయ కమిటీల నేర్పాటు చేయడానికి, మొదట తిరుపతిలో కార్యక్రమమును నిర్వహించడానికి తీర్మానించారు.

భవనం విజయవాడ కార్యాలయంలో సభ్యులకు లుగానూ, తెలుగు పైపిన్నుగాను నియమింపబడిన శ్రీ బుద్ధవరపు సీతారామాంజనేయులు, శ్రీమతి వీరమాదనేని అనసూయగార్ల నియామకమును ధృవపరిచారు. గ్రంథాలయ సర్టిఫికెట్టుకోర్సు నిర్వహణ విషయంలో ఉపసంఘం వారు తయారు జేసిన నివేదికను బైలాస్ డిపార్టుమెంట్ ప్రతినిధితో కలిసి పరిశీలించి తుదినిర్ణయం చేయుటకు తీర్మానించారు.

హైదరాబాద్‌లో రాఘవ స్మారకోత్సవం

హైదరాబాద్, జూన్ 19— శ్రీ కృష్ణ రవీంద్ర భారతిలో జూన్ 23 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు బ్యారి రాఘవ స్మారకోత్సవాలు జరుగుతాయి. అధ్యక్షత జనరల్ శ్రీ గి. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారు.

లక్ష దీపాలలో రాలి ఎం. టి. వి. ఎస్. విద్యార్థిని మిస్ రెహ్మాన్ చేతి మీద దీపం వెలిగించి ఉత్సవాలకు ప్రారంభ మ్రోగి లో పంచవర్షం జరిగిన ఉత్సవాలకు ప్రముఖులు ప్రగతిచారని కాకినాడ వార్త.

భద్రాచలం రోడ్డు-పాల్వంచల మధ్య రైల్వే సైడింగ్

కొత్తగూడెం సభలో విజ్ఞప్తి

కొత్తగూడెం, జూన్ 19 — భద్రాచలం రోడ్డు స్టేషనుకు పాల్వంచ ఫుల్ స్టేషనుల వరకూ ఉద్దేశించిన రైల్వే సైడింగ్ నిర్మాణం సందర్భంలో కొత్తగూడెం పట్టణానికి అనుకొని వున్న దాదాపు 100 కుటుంబాలు గల గొల్లగూడెం వారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాళీ చేయవలసినదిగా ఆదేశించిన సందర్భంలో 13 వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. శ్రీ అతయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీయుతులు టి. వి. విఠల్‌రావు, యం. కొమరయ్య ప్రభృతులు ప్రసంగించారు.

భద్రాచలం రోడ్ స్టేషన్ నుంచి పాల్వంచ వరకు గల 19 మైళ్ళ రైల్వే సైడింగ్ నిర్మాణానికిగాను ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డువారు రైల్వే వారికి 67 లక్షల రూపాయలను చెల్లించారు.

ఇంద్ల కట్టుకోవడానికి అక్కడి వారికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపించి తగిన నష్ట పరిహారం చెల్లించే వరకూ ఆ ఇండ్లను ఖాళీచేయరాదని సమావేశంలో తీర్మానించారు. ఖమ్మం జిల్లా కలెక్టరుకు, స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌కు, రెవిన్యూ మంత్రికి ఈ విషయం తెలియ చేశారు.

వివాహ మహోత్సవాలు

తెనాలి, జూన్ 19—

సుప్రసిద్ధ రచయిత శ్రీ కొండూరు వీరరాఘవాచార్యుల గారి చతుర్థ పుత్రిక చి॥ సౌ॥ ఉభయ భారతికి పెరిదేవి వాస్తవ్యులు కీ. శే. రావూరి వెంకటాచలంగారి కుమారుడు చి॥ వెంకటేశ్వర్లుకు 12 వ తేదీ రాత్రి తెనాలిలో కన్యాదాత వసతి గృహమున వివాహం జరిగినది. పేర్వమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు, మొదలగు ప్రముఖులు అతిథులు సంసారు.

* * *

స్థానిక గదర్నమెంటు స్త్రీడరు, గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ అక్కరాజు వెంకట సుబ్బారావు జ్యేష్ఠపుత్రుడు మేజర్ రామకృష్ణకు బి॥ శే॥ ఎం. వి. ఎస్. శర్మ ద్వితీయ పుత్రిక చి॥సౌ॥ ఘటిరాజ్యలక్ష్మికి గత శుక్రవారం తెనాలిలో వివాహం జరిగింది.

* * *

ప్రముఖ వ్యాపారస్థులు శ్రీ సంగా వెంకటేశ్వర్లు తన తృతీయ పుత్రిక చి॥సౌ॥ సుశీలా దేవిని శ్రీ కూనిశెట్టి రాజులు(పెదనందిపాడు) కుమారుడు చి॥సుబ్బారావుకు ఇచ్చి తెనాలిలో తన స్వగృహంలో మే 12వ తేదీన వివాహం చేశారు.

* * *

శ్రీ వంకమామిడి విజ్ఞయ్య తన పుత్రిక చి॥ సౌ॥ సువర్చలాదేవిని మందవల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు డాక్టర్ కనకరాజు జ్యేష్ఠ పుత్రుడు చి॥ వి. యస్. శర్మకు ఇచ్చి శుక్రవారం శ్రీ సంగమేశ్వరస్వామి సన్నిధిని వివాహం చేశారు.

* * *

శ్రీ మోటుపల్లి బాబూరావు కుమారుడు చి॥ రామమోహనరావుకు సికింద్రాబాద్ వాస్తవ్యులు శ్రీ మాదిరెడ్డి భాస్కరరావు కుమార్తె చి॥ సౌ॥ భారతికి శ్రీ గన్నవరపు సురేష్ కుమార్తెగారి సమక్షమున చి॥ సౌ॥ ఇందిరకు ఇచ్చి తమ స్వగృహంలో వివాహం జరిపించారు.

మార్కాపురం విద్యుచ్ఛక్తి వాడకందార్ల సంఘం

మార్కాపురం, జూన్ 19 — మార్కాపురంలో విద్యుత్ వాడకందార్ల సంఘం కార్యదర్శులు యజమానులు, సినిమా హాళ్ళు యజమానులు, సినిమా, బట్టల మిల్లు వారు, కారీ మిషన్స్ వారు, రసాయన కోత పల్లాల యజమానులు సమావేశమై ప్రస్తుతం ఈ పట్టణ వ్యాపారస్తులు, విద్యుత్ వాడకందారులు విద్యుత్ సప్లయి సరిగా లేక తరచు ఇబ్బందులు పడుతూ విపరీతంగా నష్టపడుతున్నారని. దీనిని నిరోధించడానికి వలయు చర్యలు విడుదలమై వివరంగా చర్చించి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ఈ సంఘమునకు మార్కాపురం "విద్యుత్ వాడకం వాడుల సంఘం" అనే పేరుతో శ్రీయుతులు సోహరలాల్‌రూపేలా అధ్యక్షులుగాను, టి. వి. రఘుబయ్య ఉపాధ్యక్షులుగాను, పొన్లేటి రామకోటయ్య కార్యదర్శిగాను శ్రీ ఎక్కలి రామయ్య కోశాధికారిగా ఎన్నుకొనుటకు తీర్మానించారు. ఈ సంఘమును త్వరలో రిజిష్టరు చేయించాలని కూడా నిర్ణయించారు. తడువరి విద్యుత్ సప్లయిలోని ఇబ్బందుల దృష్ట్యా వెంటనే సత్రమ సప్లయికి చర్య తీసుకొనవలసినదిగా తీర్మానించారు.

పి. డబ్ల్యు. డి. రిక్రియేషన్ క్లబ్

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరు సమావేశమై పి. డబ్ల్యు. డి. రిక్రియేషన్ క్లబ్బును స్థాపించుటకు తీర్మానించారు. ఈ సంఘమునకు శ్రీశైలం ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వాసిరెడ్డి సూర్యనారాయణను అధ్యక్షులుగను, జి. వి. నరసింహారావును ఉపాధ్యక్షులుగను, ఎ. కృష్ణరావును కార్యదర్శిగను ఎన్నుకొనుటకు తీర్మానించారు.

పి. డబ్ల్యు. డి. సాంకేతికోద్యోగుల క్లబ్‌కు శ్రీ వానిరెడ్డి సూర్యనారాయణను అధ్యక్షులుగను, శ్రీ పి. సంజీవరావు ఉపాధ్యక్షులుగను, శ్రీ గోవిందరెడ్డిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

భారత ఇంజనీరుల సంఘమునకు మరియు సంఘ సంస్థల శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరుల సంఘమునకు కార్యదర్శిగా పనిచేసి సందుకు శ్రీ శేషారావుకు జోహార్లర్పించి వారి ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపారు.

గత 14 వ తేదీన దివంగతులైన ప్రముఖ న్యాయవాది శ్రీ నండూరి శేషారావు (భీమవరం)

స్వర్గీయ శేషారావుకు భీమవరం మున్సిఫ్ కోర్టు జోహార్లు

భీమవరం, జూన్ 19—స్వర్గీయ నండూరి శేషారావు గౌరవార్థం స్థానిక పాలూరి గంగమ్మ, రామ్మూర్తి సంస్కృత ఉన్నత పాఠశాలను ఒక రోజు మూసివేశారు. 15 వ తేదీ మధ్యాహ్నం కోర్టులు తెరచిన వెంటనే జిల్లా మున్సిఫ్ శ్రీ బి. రామారావు ఎదుట శ్రీ పి. వి. శర్మ (బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు) శ్రీ కె. వి. రామదాసు (అదిషనల్ జిల్లా మున్సిఫ్) ఎదుట శ్రీ సుందరకనకం, శ్రీ ఎం. రామలింగరాజాగార్లు శ్రీ శేషారావు ప్రతిభ విశేషాలను ప్రస్తావించి, జోహార్లర్పించారు. రెండు కోర్టులలోను అధ్యక్షులు చెప్పిన అంశములతో ఏకీభవించి, శ్రీ శేషారావు ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనంగా ప్రార్థన జరిపారు.

స్థానిక న్యాయవాది టి. వి. కాలేటి అప్పారావు ఆధ్వర్యంలో శ్రీ జి. వెంకయ్యనాయుడు అధ్యక్షతను సమావేశమై శ్రీ శేషారావు మృతికి సంతాపం వెలిబుచ్చారు.

స్థానిక రాధాస్వామి సత్సంగ అసోసియేషనువారు 1938 లగాయతు తమ తాలూకా సంఘమునకు కార్యదర్శిగా పనిచేసి సందుకు శ్రీ శేషారావుకు జోహార్లర్పించి వారి ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపారు.

విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం

విజయవాడ, జూన్ 19— విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం వార్షికోత్సవము శ్రీ చిర్రాహరి నాగభూషణాచార్యుల అధ్యక్షతను ఇటీవల జరిగింది. శ్రీ ముగడ సుబ్బరాజు సభను ప్రారంభించారు.

ఈ సందర్భంలోనే పేద విశ్వ బ్రాహ్మణ విద్యార్థుల సహాయార్థం ట్రస్టుపండు ఏర్పాటు చేసిన శ్రీ పేకి నరసింహాచార్యులు [illegible] సభ కూడా శ్రీ ఎం. శ్రీరామమూర్తి [illegible] తమ జరిపారు.

ఈ క్రింది వారితో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు అండలూరి అప్పారావు (అధ్యక్షుడు), జగ్గాపాత్రుని వీరభద్రాచార్యులు (ప్రధాన కార్యదర్శి), కార్యవర్గం ఏర్పాటుకు వీరికి అధికార మిచ్చారు.

శ్రీ పేకి నరసింహాచార్యులు విద్యా నిధికి సత్రమ వినియోగం జరిగేటట్టు చూడాలని ధర్మాచార్య కాశను కోరుతూ తీర్మానించారు.

నల్లగొండ తాలూకా ముదిరాజ్ సంఘం

నల్లగొండ, జూన్ 19— నల్లగొండ తాలూకా ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ మాటూరి బాలనర్సింహ్మ అధ్యక్షతను ఇటీవల జరిగింది. స్వర్గీయ నెహ్రూకు జోహార్లర్పిస్తూ తీర్మానించారు.

ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అట్టడుగున వున్న ముదిరాజు నిడుపేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వంతో సంప్రతించి తగు కృషి చేయడానికి శ్రీ ఎం. బాలనర్సింహ్మకు అధికారమిస్తూ తీర్మానించారు.

తమ సంఘానికి తగు సహాయ సహకారాలకు ప్రదేశ్ ముదిరాజు సంఘంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, తగుకృషి చేయడానికి కార్యదర్శికి అధికారమిస్తూ తీర్మానించారు.

సర్వాపురంలో భాగవతార్‌కు సన్మానం

సర్వాపురం, జూన్ 19 — "రామాయణ హరికథా గాన కళానిధి" శ్రీ నిల్లలపల్లి రాఘవాచారి భాగవతార్ శ్రీ దొంగ్రమన్నార్ అనే శేషవస్త్రమివారి ఆలయంలో 130 వ వర్ధంతి నాలు రోజులు రామాయణ హరికథా గానం చేశారు.

శ్రీ నందివాడ చలపతిరావు శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవమును శ్రీ కాండూరి కోటయ్య శ్రీ రామపట్టాభిషేక మహోత్సవమును జరిపి దానుగారికి కొత్త వస్త్రమాలా సమర్పించారు. శ్రీయుతులు "మ్మలమడక" రామేశ్వరరావు మాడభూషి శ్రీనివాసాచార్యులు, మాణిక్యం గుప్తా అప్పులాచార్యులు, శాంతిలాల్, గోపాల్యారావు, కంగన బాబ్జీ, పుష్పాల వెంకటరెడ్డి నాగయ్య ప్రభృతులు దానుగారిని పునీత జీవితి సత్కరించారు.

ఆకాశవాణి

ఆదివారం, జూన్ 21

(శక 1886 జ్యేష్ఠ 31)

విజయవాడ

357.1 మీ (840 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ప్రసార విశేషాలు, 7.20 సంగీత శకలం, 7.30 అమరవాణి, 7.45 త్యాగరాజకృతి సమర్పణం, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంజలి, 8.30 పాలపిల్లి. మ॥ 12.30 షేక్ మదీనా సాహెబ్, 1.00 రంగవల్లి, 1.50 తెలుగులో వార్తలు, 3.00 తరుణ భారతి. సా॥6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 హైదరాబాద్ వరె, 7.45 హిందూస్థానీ సంగీతం, 8.00 మహేంద్రవాడ కామేశ్వరరావు: వయోలిన్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 లలిత సంగీతం, 10.00 షేక్ మదీనా సాహెబ్, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణమన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, 7.30 అమరవాణి, 7.45 అంబాదాస్ అష్టే: భయాల్, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం, 8.30 సుజన్ సంగీతం, 8.45 పిల్లలకు పాటలు, 9.00 బిట్పోంకేలరు. మ॥ 12.30 చిత్రజగత్, 1.00 రంగవల్లి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 ప్రాదేశిక సంగీత్, 2.20 బాలబిరోదం, 3.00 తరుణ భారతి, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 సగిరివాణి, 7.00 తెలుగులో వార్తలు, 7.30 సేనలో చేరండి, 7.45 చిత్రసీమ, 8.25 విరామ సంగీతం, 8.30 ఆంధ్రాదాస్ అష్టే: భయాల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 హైదరాబాద్ వరె, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

322.6 మీ (930 కిలోసై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వరె, 6.00 హైదరాబాద్ ఎ వరె, 6.30 నారీ నాగభూషణం: వయోలిన్, నోరి శ్రీనివాసశర్మ: వయోలిన్, పి. సుబ్బారావు: మృదంగం. మ॥ 12.30 హైదరాబాద్ ఎ వరె, 2.10 డి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 2.20 హైదరాబాద్ ఎ వరె. సా॥ 6.00 హైదరాబాద్ ఎ వరె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 హైదరాబాద్ ఎ వరె, 8.30 సంగీత రూపకం నుంచి పాటలు, 8.55 హైదరాబాద్ ఎ వరె 9.25 విరామ సంగీతం, 9.45 సంగీతామృతం, 10.30 హైదరాబాద్ ఎ వరె, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్

ది హిందుస్తాన్ ఇండియల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్.

1964 జూన్ 19 వ తేదీ శుక్రవారం హైదరాబాద్‌లో కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయంలోజరిగిన ది హిందూస్తాన్ ఇండియల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 23 వ వార్షిక సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ శ్రీ వి. వెంకటరావు బి ఎ, బి. ఎల్. గారు చేసిన ప్రసంగం.

మహాశయులారా,

కంపెనీ ఈ 23 వ వార్షిక సాధారణ సమావేశానికి హాజరయిన మీకు స్వాగతం చెప్పడానికి నేను అపరిమితంగా ఆనందించుచున్నాను. మన ప్రియతమ ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణంతో ఏర్పడిన జాతీయ విపత్తు ఛాయలో మనం సమావేశమవుతున్నాము. అది తీరని నష్టం. శక్తివంతంగా, చిత్తశుద్ధితో మరియు సేవా నిరతితో ఆయన జాతికిచేసిన సేవ భావి తరాలకు మార్గదర్శి అగుగాక! ఆ మహత్తర, ప్రఖ్యాత పురుషుని ఆత్మ సంస్మరణార్థం గౌరవపురస్సరంగా రెండు నిమిషాలు నిలబడవలసిందిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు జనరల్ ఇన్స్యూరెన్స్‌రంగంలోకి కట్టుదిట్టంగా ప్రవేశించారు. ఎల్. ఐ. సి. వంటి బ్రహ్మాండమయిన సంస్థ జనరల్ ఇన్స్యూరెన్స్ రంగంలో అడికూడా నాన్ టారిఫ్ ఇన్స్యూరర్‌గా ప్రవేశించడం నాకు అవ్యాయంగా కన్పిస్తున్నది. పరిశ్రమ సక్రమంగా అభివృద్ధి చెందడానికి అనుగుణంగా లేదు. ప్రయివేట్ రంగానికి వలువిధములయిన విసుగు పుట్టించి, కొన్నిసార్లు కఠినమయిన ఆర్డరులు గురిచేస్తుండగా ఎల్ ఐ సి కార్యకలాపాలకు ఈ నిబంధనలు ఏమీ వుండవు. కావున ఎల్ ఐ సి కి ప్రయివేట్ రంగానికి మధ్య పోటీ సమానమయిన వారి మధ్య పోటీవంటిది కాదు అంతేగాకుండా ఎల్ ఐ సి ఆధిక్య స్థితితో వ్యవహరిస్తుంది ఇది న్యాయమూ ధర్మమూ కాదని నేను భావిస్తున్నాను. ఎల్. ఐ సి వ్రేస్తులకు సాధ్యమయినంత వరకు, టారిఫ్ నిబంధనలలోని, టారిఫ్ రేట్లు ఎత్తించేసి, పని చేయడానికి నిర్బంధించినట్లు అర్థమవుతున్నది ఇది చిన్న విషయం. ఈ పరిస్థితిని లక్ష్యపెట్టకుండా జీవం నిజనరల్ ఇన్స్యూరెన్సు వ్యాపారం అభివృద్ధి ప్రయోజనం మరియు విదేశీ మారక ద్రవ్య ప్రవాహాన్ని గరిష్ఠంగా నిరోధించడానికి, మేము ఎల్ ఐ సి కి హృదయపూర్వక సహకారాన్ని వాగ్దానం చేశాము. అట్లే మేము మా పాత్రను న్యాయంగాను, సమర్థవంతంగాను నిర్వహిస్తారని నేను ఆశిస్తున్నాను.

మేము, నా సహచరులు మీ ముందు ఇమిడి వుండడానికి యదార్థంగా చాలా కోరిస్తున్నాము. మేము మా సహకార్యకర్తలు ఉత్సాహపడి. మన వ్యవహారాలకు సంబంధించిన పరిస్థితులను లక్ష్యపెట్టుకుంటూ, కంపెనీ సర్వతోముఖాభివృద్ధి సాధించగలరని ఇది సదర్థంగా గొప్ప సంతృప్తి కలిగించేదిగా వుంటుంది.

డైరెక్టర్లు ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల కార్యదర్శి శ్రీ సయ్యద్ ఇ. ఐ ఎస్ బదిలీమీద, మనకు తన రాజీనామా సమర్పించారు. అలా ఏర్పడిన జాగాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వి. రామారావు, ఐ. సి. ఎస్. ను కంపెనీ డైరెక్టర్‌గా నియమించింది నా తరపున, మరియు అందరి తరపున శ్రీ వి. కె. రావుకు హృదయపూర్వక స్వాగతం మిస్తున్నాను సీనియర్ అడ్వైజర్‌గా అమూల్యమయిన సలహా మరియు సహకారం కంపెనీకి చిరకాలం అందుబాటులో వుండాలని ఆశిస్తున్నాను

నేను ఇప్పుడు 1963 సంవత్సర కంపెనీ వ్యాపారాన్ని సమీక్షిస్తాను.

ఫైర్ డిపార్ట్‌మెంట్:

సమీక్షిస్తున్న సంవత్సరంలో మనకు ప్రీమియం నికరాదాయం మొత్తం రు 17,08,616 వున్నది. చెల్లించిన నికర క్లెయిములు మరియు ఇంకనూ బాకీ వున్నవి రు 8,12,780. కమిషన్, మేనేజ్‌మెంట్ ఖర్చులు, చెడ్డ అప్పులు, విదేశీ పన్నులు మొత్తం రు 6,05,682. నికర ప్రీమియం ఆదాయం మొత్తంలో 50 శాతం రు. 8,54,308. మొత్తాన్ని రిజర్వుకు కేటాయించిన తరువాత రు. 4,22,636 లాభం వున్నట్టు లెక్కలు చూపుతున్నవి. దానిని లాభం మరియు నష్టం పద్దుకు బదిలీ చేశారు.

మేరైన్ డిపార్ట్‌మెంట్

ప్రీమియం నికరాదాయం రు. 41,884. చెల్లించిన నికర క్లెయిములు మరియు ఇంకనూ బాకీ వున్నవి రు. 16,244. కమిషన్, మేనేజ్‌మెంట్ ఖర్చులు వగైరా రు. 1,14,548 వున్నది. నికర ప్రీమియం ఆదాయం 100 శాతం మొత్తం రు. 41,884 రిజర్వ్‌గా చేసిన తరువాత ఈ పద్దులో రు. 1,03,476 నష్టం చూపుతున్నది. ఆ నష్టాన్ని లాభం మరియు నష్టం పద్దుకు బదిలీ చేశారు.

మినిలేనియస్ డిపార్ట్‌మెంట్

మన నికర ప్రీమియం రు. 8,14,985 వున్నది. చెల్లించిన నికర క్లెయిములు మరియు ఇంకనూ బాకీ వున్నవి రు. 3,30,039. కమిషన్, మేనేజ్‌మెంట్ ఖర్చులు వగైరా రు. 4,05,764. నికర ప్రీమియం ఆదాయంలో 50 శాతం రు. 4,07,428 రిజర్వ్‌కు కేటాయించిన తరువాత ఈ పద్దులో రు. 18,990 లాభం చూపుతున్నది. దానిని లాభం మరియు నష్టం పద్దుకు బదిలీ చేశారు.



చైర్మన్ శ్రీ వి. వెంకటరావు, బి ఎ., బి.ఎల్.

ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి

రు. 4,22,636,
మినిలేనియస్ డిపార్ట్‌మెంట్ నుంచి రు. 18,990
మొత్తం బదిలీ చేసిన తరువాత, మరియు పెట్టుబడులపై అర్జించిన వడ్డీపై పన్ను మినహాగా వున్న మొత్తాన్ని అమకట్టడంవల్ల, పెట్టుబడుల పరిశీలన, అప్పులు (నికరం) విక్రయంపై లాభం, ట్రాన్స్‌ఫర్ ఫీజులు, అదాయపు పన్ను వాపసు మరియు మిసిలేనియస్ రసీదులు, అన్నీ కలిసి మొత్తానికి రు. 1,87,962 కాగా మొత్తం సొమ్ము రు. 6,08,988 వున్నది. ఏ ఒక పండుకు లేదా పద్దుకు సంబంధించని మేనేజ్‌మెంట్ ఖర్చులు రు. 24,387 నద్దుబాటు చేసిన తరువాత నష్టం రు. 1,08,476 మేరైన్ రెవిన్యూ అకౌంట్‌నుంచి బదిలీ చేయబడినది. పెట్టుబడుల మార్పుపై వచ్చిన నష్టం రు. 7,345 పోగా లాభం రు. 4,68,780 వచ్చింది.

ప్రాఫిట్ అండ్ లాస్ ఎప్రోప్రియేషన్ అకౌంట్:

గత ఏడాది బ్యాలన్స్ రు 5,719 ముందుకు తీసుకువచ్చాడు. తో లాభం మరియు నష్టం పద్దు నుంచి రు. 4,68,780 రూపాయలు కలిపి రాబడి, దానికి అదనంగా చెడ్డ మరియు సందేహాస్పదమయిన అప్పుల రిజర్వ్‌నుంచి రు. 37 679 బదిలీ చేయగా మొత్తం రు. 5,12,178-06 అయినది. ఏడాదిపన్నులకింద రు. 2,50 000 సమకూర్చిన తరువాత న్యూఅన్స్ రు. 2,62,178-06 వున్నది. దీనిని డైరెక్టర్లు ఈ క్రింది విధంగా ప్రత్యేకంగా వినియోగించడానికి సిఫారసు చేశారు.

1. వాటా ఒక్కింటికి (1963వ సంవత్సరానికి అదాయపు పన్ను మినహాయింపు జరగవలసివుంది.) 7 శాతం డివిడెండ్ అంటే రు. 2-25 పైసలు వంతున చెల్లించడానికి..... రు. 1,31,510-25
2. ఈక్విటైజేషన్ రిజర్వ్‌కు డివిడెండ్... రు. 1,10,000-00
3. స్టాఫ్ గ్రాట్యుయిటీ రిజర్వ్‌కు బదిలీ... రు. 19,900-00
4. వచ్చే ఏడాది వడ్డుకు తీసుకువెళ్ళడానికి రు. 767-31

మొత్తం రు. 2,62,178-06

డివిడెండ్:

వాటా ఒక్కింటికి రు. 2-25 న.పై (9 శాతం. పన్ను చేయడానికి అర్హమయినది.) వంతున డివిడెండ్ చెల్లించవలసిందిగా మీ డైరెక్టర్లు సిఫారసు చేశారు. అది గత ఏడాది ప్రకటించిన దానికంటె 2 శాతం ఎక్కువ చేయబడినది. అందుకు ఇంతకు పూర్వపు సంవత్సరంలో రు. 1 02,295 75 కాగా ఇప్పుడు రు. 1,31,510-25 కొమ్ము అవుతున్నది.

ఫైనాన్సెస్:

కంపెనీ ఆర్థిక స్థితి ఈ కింది విధంగా వున్నది:

చెల్లించిన మూలధనం	రు. 14,61,225
పెట్టుబడి రిజర్వ్	1,35,293
ఫైర్ ఫండ్	8,54,308
మేరైన్ ఫండ్	41,884
మిసిలేనియస్ ఫండ్	4,07,423
డివిడెండ్ ఈక్విటైజేషన్ రిజర్వ్	20,000
స్టాఫ్ గ్రాట్యుయిటీ రిజర్వ్	30,100
ప్రాఫిట్ అండ్ లాస్ ఎప్రోప్రియేషన్ అకౌంట్ బాలన్స్	2,62,178
	18,01,191
మొత్తం	రు. 32,62,416

తగ్గింపు నిబంధన మరియు అదాయపు పన్ను!

మన పద్దులలో తగ్గింపుకు మరియు అదాయపు పన్నుకు సంబంధించి ఏర్పాట్లు చేయబడినవి. మన అప్పులన్నీ మార్కెట్ విలువ లేదా పుస్తకం విలువ ఏది తక్కువయితే దాని ప్రకారం విలువ కట్టబడినవి.

నిబ్బంధి:

మంచి ప్రాపకం పొందకుండా ఏ సంస్థ అభివృద్ధి చెందజాలదు. ఈ ప్రాపకానికి ప్రధానంగా విశ్వాసాన్ని కాపాడడం చాలా ముఖ్యం. అందుకు మన సంస్థలోనే అవగాహన అవసరం. ఆదినుంచి మనకంపెనీలో బోర్డుకు నిబ్బందికి మధ్యవున్న గొప్ప అందదండలు, వినయం, మరియు అవగాహన బాగా వున్నాయని తెలియ జేయడానికి సంతోషిస్తున్నాను. కంపెనీ వ్యాపారం ప్రతి ఏడాది పెరగడం, సామర్థ్య ప్రమాణం నిర్వహింపబడుతున్న యదార్థాన్నిబట్టి ఇది బహుజాబవుతున్నది. ఈ సందర్భంలో బోర్డువారు ఇన్సిడెంట్లుగా నిబ్బంది చూపుతున్న పనిప్రతి, అవగాహన, మరియు వారు అందజేస్తున్న అండదండలకు వారికి నేను ప్రశంసలను వ్యక్తపరచినట్లయితే, నేను నా విధిలో విఫలుడనయినట్లు కాగలడు. బోర్డువారు నిబ్బందికి రెండు నెలల జీతానికి సమానమయిన మొత్తం బోనస్‌గా మంజూరు చేశారు. పనిప్రతితో వారు చేసిన సేవలను ప్రత్యక్షంగా ప్రశంసించడ మిచే.

మన ఇమా ఖర్చులు గొప్ప పరిణామాలు చూపాయి. కంపెనీ ఆర్థిక స్థితి గణనీయంగా నిష్టమయింది. వినయంగా సేవ చేస్తామని మనకు నిబ్బంది నుంచి హామీ వచ్చింది ఈ ఆనందమయ స్థితిలో, వచ్చే సంవత్సరాలలో ఫలితాలు మరింత లాభదాయంగా వుండగలవని ఆశిస్తున్నాను.

ఏడాదిపాటు నాకు తోడ్పాటు, సహాయం అందజేసిన బోర్డులోని నా సహచరులకు ఈ సందర్భంలో కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను. జనరల్ మేనేజర్, ఆఫీసర్లు మరియు నిబ్బందికి వారు చేసిన పనిప్రతితో కూడిన సేవా నిరతికి మా ప్రశంసలను తెలియజేస్తున్నాను.

ఈ కొద్ది మాటలతో, నివేదికను, ఇమా ఖర్చులను ఆమోదించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

(గమనిక: ఇది వార్షిక సాధారణ సమావేశంలో జరిగిన కార్యక్రమాల తాత్పర్యం కాదు.)

నగరి పంచాయతీ ఓటర్ల జాబితా

శ్రీ కుప్పుస్వామి పిటిషన్ హైకోర్టు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 — చిత్తూరుజిల్లా నగరిపంచాయతీలో శ్రీ డబ్ల్యు. కుప్పుస్వామిని ఓటరుగా చేర్చవలసిందని, అతని నామినేషన్ పత్రం ఆమోదించిన అనంతరం నగరి పంచాయతీ ఎన్నికలు నిర్వహించవలసిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి చంద్రగిరి ఆర్. డి. ఓ. ను ఆదేశించింది. చంద్రగిరి ఆర్. డి. ఓ. ఆ నగరి పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌గా వున్నారు. న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, శ్రీ షరీఫుద్దీన్ అహమ్మద్ గార్లుతో కూడిన డివిజన్ బెంచి ఈ ఆదేశం ఇచ్చింది.

పిటిషనర్ శ్రీ కుప్పుస్వామి నగరి వాస్తవ్యుడు. ఆగ్రామంలో ఓటరు. ఆయన 1959లో పంచాయతీకి పోటీ చేసి ఎన్నికయినారు. ఈ నెలాఖరు వరకు సభ్యులుగా వుంటారు. పంచాయతీ వ్యవహారాలలో ఆయన విశేషాసక్తి చూపి, అక్రమాలను పేర్కొనేవారని, అందువల్ల ఆయన పేరు, ఆయన కుటుంబంలోనివారి పేర్లు, ఎట్టినోటీసు, దర్యాప్తులేకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడినది.

ఆయన చట్టం ప్రకారం తన పేరు ఓటర్ల జాబితాలో చేర్చవలసిందిగా గత ఏప్రిల్ నెలలో చంద్రగిరి ఆర్. డి. ఓ. కు దరఖాస్తు చేశారు. పెక్కు సార్లు తిరిగి కలెక్టర్‌కు కూడా ఆ విషయం తెలియ జేశారు. ఎటువంటి ఉత్తర్వులు రాలేదు. పంచాయతీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే సంకల్పంతో ఆయన తన పేరు ఓటర్ల జాబితాలో చేర్చవలసిందిగా హైకోర్టులో రిట్ చేశారు.

న్యాయమూర్తులు పిటిషను ఆమోదించారు. రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఆదేశిస్తూ మాండమస్ జారీచేశారు.

ఏలూరు బియ్యం ధర

కిలో 60 పైసలుగా నిర్ణయం

ఏలూరు, జూన్ 19 — పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు పట్టణంలో బియ్యం కొరకడం లేదని వార్తలు పత్రికలలో చూచి ఇక్కడ పరిస్థితి స్వయంగా పరిశీలించే నిమిత్తం మంత్రి శ్రీ బలరామరెడ్డి 17వ తేదీన ఇక్కడకు వచ్చారు.

ఏలూరులోనే బియ్యానికి కరువుపరావడం చాలా ఆశ్చర్యంగా వున్నదని ఆయన అన్నారు.

మిల్లు యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరస్పర సహకారంతో ఆహార సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాము ఏరోజుకారోజు పరిస్థితులను పరిశీలిస్తున్నామని. ఈసమస్య పరిష్కారంలో మిల్లర్లు సహకారం యివ్వని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మాలే వెంకటనారాయణ మంత్రికి మెమొరాండం సమర్పించారు. ప్రస్తుతం కరువుకు కారణం ప్రభుత్వ విధానాలలోని లోపమేనని ఆయన మెమొరాండంలో వివరించారు.

ప్రభుత్వం, మిల్లర్ల ప్రతినిధులు కలిసి మాట్లాడుకొని, ధరలు నిర్ణయించి, ఆహార సమస్యను పరిష్కరించాలని జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సూచించారు. ఇందుకు మంత్రి అంగీకరించారు.

మంత్రి సలహా ప్రకారం శ్రీ బి. రాజగోపాలరావు (కలెక్టర్ ఇన్‌చార్జి) అధ్యక్షతన జిల్లాలోని రైస్ మిల్లర్లు, ఎఫిషియంట్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖుల సమావేశమై, చిల్లర వర్తకులు అక్కడక్కడ బియ్యం కిలో 60 పైసలకు, మిల్లర్లు చిల్లర వర్తకులకు 59 పైసలకు ఇవ్వడానికి అంగీకరించారు.

ఈ నిర్ణయం వెంటనే అమలులోకి రాగలదని అన్నారు.

త్రివేణీ కళాసమితి

హైదరాబాద్, జూన్ 19 — త్రివేణీ కళా సమితి అనే కొత్త సాంస్కృతిక సంస్థకు అదివారం సాయంత్రం అయిదు గంటలకు ఇక్కడ రవీంద్ర భారతిలో ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆర్థిక మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ సి. నారాయణ రెడ్డి ప్రసంగిస్తారు.

కచ్, కోరమండల్ ప్రాంత తీరజలాలలో భూకంప పరిశోధనలకు సంబంధించిన ఒప్పందంపై భారత, రష్యా దేశాలు ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ సమక్షంలో సంతకాలు చేసినప్పటి చిత్రం

భవితవ్య నిర్ణయంపై కాశ్మీర్ ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ

—తప్పక వుండాలని అబ్దుల్లా ప్రకటన

సఫాపోరా (కాశ్మీర్), జూన్ 19— తమ భవితవ్యాన్ని నిర్ణయించుకొనడానికి కాశ్మీర్ ప్రజలకు పూర్తి స్వేచ్ఛ వుండాలని, ఈ హక్కును ఎవరైనా త్రోసిపుచ్చిన పక్షంలో తాము పూరుకొనబోమని షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ ప్రకటించారు.

కాశ్మీర్‌పై తుదిర్నయానికి వచ్చేది, ఒక్క ఇండియా పాకిస్తాన్‌లే కాదని, ఆ రెండు దేశాలమధ్య ఎలాంటి ఒప్పందం కుదిరినా కాశ్మీర్ ప్రజల తుదినిర్ణయాధికారం హక్కును పరిరక్షించేదిగా వుండాలని ఆయన అన్నారు.

ఇక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో అబ్దుల్లా ప్రసంగిస్తూ, కాశ్మీరీలకు గౌరవప్రదమైన ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను తాము ఆమోదించగలమని చెప్పారు.

ఎలాంటి నిర్ణయాన్ని అయినా కాశ్మీర్ ప్రజలపై బలవంతంగా రుద్దకూడదని. ఆదివారి అభిప్రాయాలకు అనుగుణంగా వుండాలని, రాష్ట్రంలోని 50 లక్షల మంది హిందువులు, ముస్లింలు, సిక్కులకు తమకు పరిపూర్ణ స్వేచ్ఛ, భద్రత కలదన్న భావం కలిగించేదిగా వుండాలని ఆయన వివరించారు.

కాశ్మీరీలకు అనంతృప్తికరమైన నిర్ణయాన్ని తీసికొన్నట్లయితే అంతకంటే దురదృష్టకరమైన విషయం వేరొకటి వుండబోదని ఆయన చెప్పారు.

స్వయం నిర్ణయాధికారం హక్కును అమలు జరపుకొనడానికి కాశ్మీరీలకు స్వేచ్ఛ వుండాలన్న తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, ప్రస్తుతం పరిస్థితులు కొంత మెరుగు పడినప్పటికి స్వేచ్ఛా సాధన లక్ష్యం చాలా దూరంలో వున్నదని, అందువల్ల ప్రజలలో క్రమశిక్షణ, తీవ్ర కృషి అవసరమని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని ఇండియా గుర్తించడంవల్లనే కాశ్మీర్ రాష్ట్రం దానికి సన్నిహితమైనదని. అయితే భారత ప్రభుత్వం తర్వాత తన వైఖరిని మార్చుకొని, మహాత్మాగాంధి, స్వర్గీయ నెహ్రూలు నేను వాగ్దానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు.

పాకిస్తాన్ కూడా దాదాపు ఇలాంటి వైఖరినే అవలంబిస్తున్నదని, వారు కూడా కాశ్మీరీల స్వాతంత్ర్యం హక్కును త్రోసిపుచ్చారని, కాగా భారత ఉపఖండం మత ప్రాతిపదికపై విభజి చబడినందువల్ల, ముస్లిం ప్రజలు హెచ్చుగావున్న కాశ్మీర్ కూడా పాకిస్తాన్‌లో అంతర్భాగమేనని వారు వాదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయించడానికి ఇది సరికాయిన ప్రాతిపదిక కాదని తాను వారికి తెలియజేశానని, దానితో ఈ రాష్ట్రాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసికొనడానికి వారు ప్రయత్నించారని ఇండియా సహాయంతో వారిని గెంటివేయడం జరిగిందని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్య లక్ష్య సాధనకు కాశ్మీర్ ప్రజలు సమైక్యంతో వ్యవహరించి ఎటువంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో కొత్త రాజకీయ పక్షం ఏర్పాటు

శ్రీనగర్, జూన్ 19—తన నాయకత్వాన ఏర్పడే కొత్త రాజకీయ పక్షానికి "ప్రజాకార్యాదరణ సంఘ"మని పేరిడగలమని కార్యాదరణ సంఘం అధ్యక్షుడు మీర్‌వైజ్ మౌల్వీ ఫరూక్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

తమ పార్టీ కార్యక్రమాన్ని, విధానాలను రెండు రోజులలో ప్రకటించగలనని ఆయన చెప్పారు.

అయితే వివిధ రాజకీయ మత సంస్థలతో కూడుకొని వున్న ప్రస్తుత కార్యాదరణ సంఘం పేరుగా పనిచేయగలదని ఆయన అన్నారు.

తాను, మరికొంతమంది సభ్యులు సోమవారం నాడు షేక్ అబ్దుల్లాను కలుసుకొనగలమని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు పునరావాసం

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏడు వేల ఎకరాలు ఇస్తారట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జూన్ 19 — తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చింతలపూడి తాలూకాలలో పునరావాస సౌకర్యం కలుగజేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. కాందిశీకులకు వ్యవసాయంచేసుకోడానికి ఏడువేల ఎకరాలు ఇవ్వాలని సంకల్పించారు.

పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో గల కొల్లేరు సరస్సు ప్రాంతంలో ఇంకా భూమి లభించగలదని తెలుస్తున్నది.

సంగారెడ్డిలో బలవర్ధకాహారంపై గోష్ఠి

హైదరాబాద్, జూన్ 19— బలవర్ధకాహారంపై సంగారెడ్డిలో ఇటీవల జిల్లా స్థాయి గోష్ఠి జరిగింది. ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ ఘులాం అహమ్మద్ గోష్ఠిని ప్రారంభించారు.

మెదక్ జిల్లా ప్రజలలో బలవర్ధకాహార లోపాలు వాటిని పెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు.

డాక్టర్ వెంకటపలం, డాక్టర్ యు.వి.జి. శర్మ ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి గోష్ఠి ఏర్పాటు చేశారు.

బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ

నెల్లూరు, జూన్ 19— బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ దొడ్ల అన్నారెడ్డి ఎన్నికయ్యారు. శ్రీ అన్నారెడ్డికి ఏడు ఓట్లురాగా, ఆయనతో పోటీచేసిన శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డికి ఆరు ఓట్లు వచ్చాయి.

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ సంఘం

అధ్యక్షుని ప్రకటన పట్ల శ్రీ తెన్నేటి సంతోషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19— భద్రాద్రి రామాలయంలోని గర్భగుడి కొలతలను పునర్నిర్మాణ కార్యక్రమంలో మార్చబోమని ఆలయ పునరుద్ధరణ సంఘం అధ్యక్షుడు చేసిన ప్రకటనకు శ్రీ తెన్నేటి విశ్వనాథం హర్షం ప్రకటించారు.

కాని గర్భాలయాన్ని పడగొట్టే సమాచారాన్నిగాని లేగ, అందుకు నిర్ణయించిన ముహూర్తం విషయంగాని. ముఖ్యమంత్రికి లేదా దేవాదాయ శాఖ మంత్రికి ముందుగా ఎందుకనితెలియజేయలేదని, పైగా గర్భగుడిని పడగొట్టించే ముహూర్తాన్ని ఎగటివేళ ఎందుకని నిర్ణయించలేదని ఆలయ పునరుద్ధరణ సంఘం అధ్యక్షుని ప్రశ్నిస్తూ శ్రీ తెన్నేటి నిన్న ఇక్కడొక ప్రకటన చేశారు.

1960 ఏప్రిల్, మే, జూన్ మాసాలలో అటు తర్వాత జరిగిన సమావేశాల వివరాలను ప్రకటించాలని పునరుద్ధరణ సంఘాన్ని ఆయన కోరారు.

సూర్యనారాయణస్వామి నివేదికను, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ రూపొందించిన ప్లానులను, ప్రకటించాలని శ్రీ తెన్నేటి కోరారు.

ఇప్పుడున్న దేవాలయాలు పూర్తి శిథిలావస్థలో లేకుండా, మరమ్మతులు చేయడానికి అనువైన స్థితిలోనే వున్నందువల్ల ఏ దేవాలయాన్ని గాని, ప్రభుత్వమే ట్రస్టీగా వ్యవహరిస్తున్నప్పటికి పూర్తిగా పడగొట్టవచ్చునో లేదో అనే విషయం తర్కబద్ధమైనదని శ్రీ తెన్నేటి ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో పి. హెచ్. డి. కోర్సులు

ఏడాదికి రెండుసార్లు ప్రవేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19— ఆంధ్ర, సైన్స్, కామర్స్, ఎడ్యుకేషన్, సెంట్రల్ కాలేజీలలో పి. హెచ్. డి. కోర్సులకు ఏడాదికి రెండు సార్లు ప్రవేశాలు యివ్వనున్నట్టు ఉస్మానియాయూనివర్సిటీ నిన్న ప్రకటించింది. జూలై, జనవరి నెలలలో పి. హెచ్. డి. కోర్సులకు అభ్యర్థులను చేర్చుకొంటారు.

ప్రతి ఏడాది దరఖాస్తులు సమోదు జూలై 15, జనవరి 15 వ తేదీలలోగా చేయాలి.

ఈ విద్యాసంవత్సరంనుంచి యూనివర్సిటీ ఆంధ్ర, కామర్స్ కళాశాలలో బి.ఎ. స్థాయిలో ప్రవేశించి భాషను అప్షనల్ సబ్జెక్టుగా తీసుకోవచ్చునని కూడా ప్రకటించ బడినది.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుని నియామకం

హైదరాబాద్, జూన్ 18—పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా శ్రీ బంగారు రాజు నియమించబడ్డారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, జూన్ 19— రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి న్యూఢిల్లీ నుంచి జూన్ 21 లేదా 22వ తేదీన తిరిగి వస్తారు. ఆయన శ్రీనగర్ పర్యటన రద్దు చేసుకొన్నారు.

చింతలపాలెంలో అగ్ని ప్రమాదం

55 ఇండ్లు పరశురామ ప్రీతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూన్ 19 — కనిగిరికి రెండు మైళ్ల లోగల చింతలపాలెంలో గత 13వ తేదీ జరిగిన అగ్నిప్రమాదంలో 55 తాటాకు ఇండ్లు పంటమీద వున్న జొన్న వాములు, మొదలయినవి దగ్ధమయినవి 90 కుటుంబాల వారు నిరాశ్రయు లయినారు.

ఈ అగ్ని ప్రమాదంలో 40 వేల రూపాయల విలువకల ఆస్తి నష్టపడినట్టు తెలుస్తున్నది.

నెల్లూరు అగ్ని మాపక దళం వారు శ్రీ వి. మనోహరం నాయకత్వాన ప్రమాద స్థలానికి వెళ్లారు. అగ్ని మాపక దళం అక్కడికి చేరేలోగానే చాలా ప్రాంతం భస్మీపటలమయింది.

కనిగిరి తహసిల్దార్ శ్రీ వెంకటేశ్వర్లు అగ్ని బాధితులకు సహాయం ఏర్పాట్లు చేస్తున్నారు.

భీమడోలులో అగ్నిప్రమాదం

16 ఇండ్లు దగ్ధం

తాడేపల్లిగూడెం, జూన్ 19— భీమడోలులో గత 14 వ తేదీన సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు పెంకుటిండ్లతో సహా 16 ఇండ్లు పశురామ ప్రీతి అయినవి. ప్రమాదానికి కారణం తెలియలేదు.

కె. సి. ఛారిటీస్ ఫండ్ లాటరీ

(ఒరిస్సా ప్రభుత్వంచే అనుమతించబడినది)

మొదటి నగదు బహుమతి రూ. 1,15,000/- టిక్కెట్టు ఒకటికి చందా రు. 1/- మాత్రమే

ఇంతవరకు రూ. 56,00,000/- పైగా బహుమతులు పంచిపెట్టబడినవి

ముగింపు తేదీ: 29-6-1964 డ్రా తేదీ: 10-7-1964

గమనిక: తదుపరి డ్రా డిసెంబర్‌లో జరుగును. ఫారాలు, టిక్కెట్టు పుస్తకాలు 1964 జులై 10 వ తేదీ డ్రా సమయంలో లభించగలవు.

కె. సి. ఛారిటీస్ ఫండ్ లాటరీ

బరంపురం—గంజాం, ఒరిస్సా.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 25.

APPLICATIONS are invited for undermentioned posts from Indian citizens; subjects of Sikkim and persons of Indian Origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Bhutan, subjects of Nepal and Tibetans who came over to India before 1-1-1962 with intention of permanently settling in India subject to issue of certificate of eligibility in their favour. Age as on 1-1-1964 must be within the prescribed age limits. Relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates